మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— స్పీకరుగారు వారికి పర్మిషను యిచ్చారు· With the permission of the Speaker he can do it.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :—అన్‌కాన్‌స్టిట్యూషనల్ థింగ్ స్పీకరుగారు చేస్తే మహాపాపం, సర్. స్పీకరు- చైరు ఎప్పుడూకూడా, అన్ కాన్‌స్టిట్యూషనల్‌గా చేయరు.

శ్రీ వి. వసంతరావు :—అధ్యక్షా, మీరు మమ్మల్ని రూలు అడుగుతున్నారు కానీ తమరు రూలు క్రింద ఒప్పుకున్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—చైరుకు డిస్క్రిషనరీ పవర్ వున్నది. ఆ రూలు క్రింద చేశారు.

శ్రీ కె. గోవిందరావు :—డిస్క్రిషనరీ పవర్ వున్నమాట నిజమే కానీ— Can it be done like that, in Everything?

Mr. Deputy Speaker :—But it has been so, because there was someother work for him. He has been allowed to go. Let us hear, whether you will have any doubts.

శ్రీ ఆర్. మహానంద :— నేను సమాచారం వున్నది చదవగలనే కాని క్లారిఫికేషను చేయాలంటే నేను చేయగలిగిన స్థితిలో వుండను అంటున్నారు వారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇందులో యింకొకటి వున్నది. మేము అడిగిన కాల్ ఎటెన్షను యిందులో లేదు. సగం కత్తించారు. నేను యిచ్చిన ఒరిజినల్ నోషను తెప్పించండి. తరువాత. మంత్రిగారు లేరు కాబట్టి ఒక అరగంటసేపు ఈ సభను వాయిదా వేయండి. అంతేకాని యింకొకమంత్రి చెప్పడానికి వీలులేదు. మీరు మా రైటును కర్టెయిల్ చేయలేరు.

Mr. Deputy Speaker :—I will get it and it can be corrected A thing which has been regular you cannot make it irregular.

Sri Vavilala Gopalakrishnaiah :—It is quite irregular. I want to know whether there is any rule that a minister who is deputed can depute another minister.

Mr Deputy Speaker:— Ther is nothing wrong in it.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—డబుల్ డెలిగేషను పనికిరాదని హైకోర్టు రూలింగు కూడా వున్నది, డెలిగేషన్ ఆఫ్ పవర్ ఒక ఆఫీసరుకు యిస్తే అతను క్రిందివారికి కూడా యిస్తే అది డబుల్ డెలిగేషను అవుతుందని— హైకోర్టు కొట్టివేసిన సంగతి మీకు చూపిస్తాను కావాలంటే.

శ్రీ ఎ. మాధవరావు :—గోపాలకృష్ణయ్యగారు చెప్పినది వుంది. అంతవరకూ న్యాయం.

శ్రీ టి. వి. రాఘవులు (గోపాలపురం) :— వావిలాల గోపాలకృష్ణయ్యగారు లేవదీసిన దాంట్లో ఒక పాయింటు వున్నది. కానీ అది యదార్థం కాదు, మొట్టమొదట యిది అసలు డెలిగేషను కాదు.

Hon' ble Minster is a colleague. It is a joint responsibility. It is not delegation. ఇక్కడ ఒక మంత్రిగారు యింకొక మంత్రిగారి తరఫున డెప్యుటైజ్ చేస్తున్నారే తప్ప యిది డెలిగేషను కాదు. రెవిన్యూ మంత్రినుంచీ ఫైనాన్సు మినిష్టరుకూ, మళ్లా వారినుంచి యీ మంత్రిగారికి డెలిగేషను అనేది కరెక్టు కాదు. As a colleague he can depute on behalf of another colleague. It is a joint responsibility. The responsibility is joint and several.

Mr. Deputy Speaker :— Anyway let us go with the procedure There is nothing irregular.

శ్రీ సి. వి. కె. రావు :—రాఘవులుగారు అసలు వున్న పరిస్థితిని యింకా పర్వెన్ చేశారు.

Mr. Deputy Speaker :—We cannot stop the business of the House. It is your discretion, Mr. .Vavilala Gopala- krishnaiah If you want to walk out I cannot stop. It is not irregula and it is perfectly Constitutional He has gone with the permis. sion of the Chair. Any Minister can answer on behalf of any minister. It is the discretion of the Speaker, and the Speaker has allowed it,

శ్రీ ఎ. మాధవరావు:—ఇట్లా పర్మిషను ఎంతమందికైనా యిస్తూనే వుంటారా? మంత్రిగారికి అందులో వుండే లోటుపాట్లు తెలియవలసిన అవసరం వున్నదా లేదా ?

Mr. Deputy Speaker :—It is perfectly regular. The call attention is to draw the attention of the Minister for the observations you make. You can have your observations, he will have his reply.

Sri A. Madhavarac:—Simply to swallow or to be swallowed ..

Mr. Deputy Speaker:—No discussion. no debate. on this. He will make the statement. That is exactly according to the rule.

శ్రీ సిహెచ్. వెంగయ్య (మార్కాపూర్) :—మంత్రిగారు క్లారిఫైచేయాలనే మాట అయింది. మాకు ఏమైనా ఎస్యూరెన్సు యివ్వవలసివస్తే యివ్వగలరా ?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు :— సభ్యులు చెప్పిన విషయాలు దృష్టిలో పెట్టుకొని దీనికి సంబంధించిన మంత్రిగారికి చెప్పి యాక్షను తీసుకుంటామని చెప్ప గలనే కానీ నేను ఎస్యూరెన్సు యివ్వడమేమిటి ?

Mr. Deputy Speaker :—It is in the merit of the case he could have been here. But it is not irregular. మంత్రిగారు ఏ స్టేటుమెంటు చేసినా అదిమాత్రం యిరెగ్యులర్ కాదు. అది నేను చెప్పగలను.

శ్రీ టి. యస్. మూర్తి :—రాఘవులుగారు జాయింటు రెస్పాన్సిబిలిటీ వుంది కాబట్టి డెలిగేట్ చేయవచ్చునన్నారు. ఆయన నేను చదువుతాను కానీ క్లారిఫై చేయ లేను అంటే అదేమి జాయింటు రెస్పాన్సిబిలిటీ ?

Mr. Deputy Speake :— Or you can agree to have it tomorrow

Sri Ch. Rajeswararao (Siricilla) :—What is the difficulty with the Finance Minister ?

Mr. Deputy Speaker :—He is in the Council. Shall we take up the Call Attention Motions after the Appropriation Bill ?

Sri Ch. Rajeswararao :—Already it is 11-45 a. m.

Sri Vavilala Gopalakrishnayy :- As soon as he comes; not after the Approriation Bill.

Mr. Deputy Speaker :—You cannot dictate. We are trying to adjust.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు .—ఆర్థిక మంత్రిగారు ఇప్పుడు ఎవైలబుల్‌గా లేరా ?

Mr. Deputy Speaker :- I do not know what difficulty Vavilala Gopalakrishnayya has. His Personal Secretary has gone and he has not come yet. Why not we have these tomorrow ?

Sri C. Vengaiah :—You take up the Appropriation Bill.

Mr. Deputy Speaker :—We cannot do that. (interruption from Sri Vavilala Gopalakrishnayya) He has gone with the permission of the Chair. Why are you disputing the permission of the Chair ?

Sri Vavilala Gopalakrishnayya :—The Minister is giving impotance to the Council and not to the Assembly.

Mr. Deputy Speaker :—Both are equal.

Sri Vavilala Gopalakrishnayya :—It is the reality here. It is unfortunate that the Speaker is allowing it.

Mr. Deputy Speaker :—Anyway, the Speaker has allowed and we cannot dispute it.

Sri Vavilala Gopalakrishnayya:—If the speaker cannot protect the rights of the Assembly against the Council, we must have the right to stand and protect our rights.

Mr. Deputy Speaker :-At best we will take them up tomorrow. He does not agree with anything. Whatever he insists, he insists so vehemently

Sri Vavilala Gopalakrishnayya :—It is my right.

Mr. Deputy Speaker :—Your right is not abused.

శ్రీ ఎ. మాధవరావు :— ఎసెంబ్లీలో ముందు చెప్పాలా ? కౌన్సిలులో ముందు చెప్పాలా ? అది చెప్పండి, ఎక్కడ ముందు చెప్పాలి ?

Mr. Deputy Speaker :—We will take these Motions after the Finance Minister comes.

## PRESENTATION OF THE EIGTH REPORT OF THE PUBLIC ACCOUNTS COMMITTEE 1971—72

Sri D. Venkatesam :— Sir, with your permission, on behalf of the Chairman, Public Accounts Committee, I move :

"I beg to present the Eighth Report of the Public Accounts Committee 1971-72 on the Appropriation Accounts 1969-70, Finance

Accounts 1969-70 and the Report of the Comptroller and Auditor-General of India for the year 1969-70 of the Government of Andhra Pradesh."

Mr. Deputy Speaker :—Report presented.

Sri C. V. K. Rao:— Sir, I rise on a point of Order. According to Rule 271 (2) (c) the Committee shall bring to the notice of the Assembly, every case in which it is not so satisifed and all expenditure which the Finance Department has requested should be brought to the notice of the Assembly.

Mr, Deputy Speaker :—It is only presentation.

Sri C. V. K. Rao :—Where have they presented? They have not presented. They have put 10 copies in the Library. What has the Library to do? The Chairman should present it and place it on the Table of the House.

Mr. Deputy Speaker :—He has placed 10 copies in the Library for your perusal. All copies are not available. Therefore, he has placed 10 copies in the Library.

Sri C. V. K. Rao ;—This is irregular. Is the Library an extension of the Assembly? Kindly give your ruling.

Mr. Deputy Speker ;—There is no ruling required. You wanted my ruling and I say it is perfectly in order. There is nothing wrong. Onecopy is placed on the Table and ten copies are placed in the Library. It is completely regular.

Sri C. V. K. Rao:—I have been attending this Assembly ever since this report is being presented. It has to be placed on the Table of the House. I borrowed a copy from the Secretary. There are two Chairmen. How could there be 2 Chairmen. Can there be three Chairman? One is Sri N. Ramachandra Reddy and another is Sri G. Latchanna. How can there be two Chairmen? Everything is irregular. You condone this thing and I will sit down.

Mr. Deputy Speaker ;—There is nothing irregular. (At this stage, the Finance Minister came in to the House.)

Mr. Deputy Speaker :—Now we shall take up the Call attention Motions. Sri R. Mahananda will speak.

## Calling Attention to Matters of Urgent Public Importance :

### 6. Need for starting dought relief works in Darsi Taluk, Ongole District.

శ్రీ ఆర్. మహానంద :—ఒంగోలు జిల్లాలోని దర్శితాలూకా తరతరాలుగా కరువు వాత పడే తాలూకాగా ప్రభుత్వమే గుర్తించింది.

కరువు ప్రాంతంగా గుర్తించినప్పటికి కరువు నివారణకు శాశ్వతమైన పథకాలు చేపట్టడం కాని తాత్కాలికంగానైనా ఆ ప్రాంతములోని ప్రజలకు పనులు కలిగించడం కాని చేయడం లేదనేది నిర్వివాదాంశం.

(Dr. T. S. Murthy in the Chair)

ఏదో తాత్కాలికంగా అక్కడొకటి యిక్కడ అర రోడ్డు పనులు చేయించినందువల్ల ప్రయోజనంలేదు. ఎందువల్లనంటే దాదాపు ఎన్నో సంవత్సరాలనుంచి కూడా కరువు ఉన్నది. కరువు పోవాలంటే నాగార్జునసాగర్ కుడి కాలవ పనులు తొందరగా చేయించి నీరు దర్శి తాలూకాకు వచ్చేటట్లు చేస్తేనే గాని శాశ్వతమైన కరువు నివారణకు సాధ్యంకాదు. అది ముఖ్యమైన పని అని ఎన్నోసార్లు మనవి చేశాను. కాలువ పనులు సాప్ చేశారు, తాత్కాలికంగా అక్కడా యిక్కడా రోడ్డు పనులు చేస్తున్నారు. అవి కూడా యిరిగేషను ప్రోగ్రెస్ ఎక్కువగా తీసుకోలేదు. పంచాయతుల ద్వారా చేస్తున్నందువల్ల 50 పర్సెంటు పని జరుగుతున్నది. మిగతా ప్రెసిడెంటుకి, యింజనీరింగు సిబ్బందికి పోతుంది, న్యాయం జరగటంలేదు. తాలూకా లెవెలులో సమితి ప్రెసిడెంటు ఎం. ఎల్. ఏ. తహసీల్దారుతో కమిటీవేసి విచారణచేసి జరిగే పనులు సమీక్షచేసి చేయాలంటే ప్రభుత్వం పూనుకోలేదు. కలెక్టరు తలచుకోలేదు. వారికి యిష్టం వచ్చినవి అవసరమైనవా కాదా విచక్షణ లేకుండా యిష్టంవచ్చినట్లు పనులు జరుగుతున్నాయి. 50 రూపాయలు యిస్తున్నారు. మా తాలూకాలో 29,600 కుటుంబాలుంటే 7,000 కుటుంబాలకు కుటుంబానికి 50 రూపాయలచొప్పున యిచ్చారు. అదికూడా లంచాలు వగైరాలక్రింది 5 రూపాయలు 6 రూపాయలు పోతున్నాయి. చివరకు 45 రూపాయలు 44 రూపాయలు వస్తున్నాయి. ఆ విధముగా ఉన్నందువల్ల ఏ విధముగానూ కరువు పోయేదానికి ఆదుకోవడం జరుగుతుంది? ప్రభుత్వం ఆలోచించాలి. కరువు రుణాలక్రింద డబ్బు యివ్వండి. పనులుచేయించడానికి తాత్కాలికమైన పనులకోసం యిస్తూ శాశ్వత కరువు నివారణ కోసం నాగార్జున సాగర్ కాలవకు అలాట్మెంటు యిస్తే బాగుంటుందని చెబితే దిక్కు దివాణంలేదు.

శిస్తు రిమిషనుకోసం కలెక్టరు రివిన్యూబోర్డుకి రికమెండు చేశారు. ఈ పరిస్థితులను గమనించి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకుని ఎక్కువ అలాట్మెంట్సు యివ్వకపోతే ఏదో వందా రెండువందలో యిస్తే ప్రయోజనంలేదు. మా జిల్లాలో 1096 గ్రామాలలో 560 గ్రామాలు కరువు కాటకాలకు గురి అయినవి. మంత్రిగారు రివిన్యూమంత్రి శాఖను నిర్వహించేవారుగానే కాకుండా ఆర్థిక శాఖనుకూడా నిర్వహిస్తున్నారు. కాబట్టి వెనుకబడిన ప్రాంతాలను తాలూకాలనుచేర్చి సాగుచేయటానికి ఒంగోలు జిల్లాచేసి కిరీటం పెడతాం అన్నారు. కాని నాయకత్వం కోసం జిల్లా చేసుకున్నట్లు కనిపిస్తున్నది కాని ప్రజలకోసం చేసినట్లు కనిపించలేదు. మంత్రిగారు సానుభూతితో ఆలోచన చేయాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను.

Sri A. Bhagavantha Rao:—(Deputising the Minister for Revenue) Darsi taluk is an upland taluk and also a chronically drought affected taluk. This taluk faced adverse seasonal conditions during F 1476, 1377 and 1378. Out of the 133 villages of this taluk, 93 villages were affected by drought in F 1380 due to tne continuos dry spell since October 1970. The khariff crops which did not come up for harvest before the end of September 1970 and almost all the important Rabi food crops withered away for want of rains. After the sowing of Rabi crops, there was no rain. Major Rabi food crop like Variga has been completely lost. The other rabi crops like Cholam and tobacco gave less yields. Though there was a little rain in the last week of Feb. 71 and first week of March 71, it did not retrieve the adverse seasonal conditions.

As both Khariff and rabi crops failed and as it was a wide spread calamity, orders were issued postponing collection of Land Revenue, Loans etc., in the 93 drought affected villages subject to Government requesting sanction of liberalised remission to these 93 vil'ages for F 1380 and orders of the Government are awaited. The total amount of assesment to be remitted in these 93 villages comes to Rs. 1,34,180 and the amount of L. R. and Loans postponed comes to Rs. 4,62,563.

The normal extent of both Khariff and rabi crops in the 93 drought affected villages is Ac. 1,19,522. Of this an extent of Ac. 97,152 was sown in F 1380. The normal extent under Khariff crops is Ac. 91,371. Of this an extent of Ac. 81,847 wat sown. The normal extent under rabi crops is Ac. 28,151. Of this an extent of Ac. 15,305 was sown. The important khariff crops are early jowar, bajara, korra, anuka, castor and cotton. The important rabi crops

are variga, ragi and horsegram. Except early jowar and ragi, all the other crops gave less than 6 annas yield in F 1380.

In order to provide labour to the labourers and to enable them to have purchasing capacity, 12 tank works, 5 road works and 4 well works estimated to cost Rs. 1,35,648 were taken up in this taluk in F 1880. Of these 5 tank works, 3 road works and 1 well work have been completed.

There was scarcity for fodder also. In order to enable the ryots to purchase fodder, an amount of Rs. 1.00 lakh was distributed towards fodder loan from out of the allotment of Rs. 5.00 lakhs made to this district during F 1380.

I inspected some of the villages of Darsi taluk, where drinking water scarcity is acutely felt, along with the Chairman, Zilla Parishad Executive Engineer, (Zilla Parishad) Officials and non officials and assessed the requirements. Accordingly, a programme was drawn up for the supply of drinking water, basing on the report made available by the Geologist of Agro Industries Corporation for sinking of new bores by means of revitalisation units. During 1970-71 and 1971-72 under R. W. S. programme, 9 boros were sunk at Donakonda, Kurichedu, Perambhotlavaripalem, West Gangavaram and West Veerayapalem by utilising the rigs of Agro-Industries Corporation. Of these 9 wells, 8 are productive and one well is un-productive. As many as 70 wells were revitalised by using revitalisation units and 21 wells were dug by manual labour. Out of the 70 wells revitalised 43 were successful and 27 were failure. In July and Augusr 1971, water was carried through lorries by paying lorry Charges at the rate of Rs. 200/- per day to the villages of Kurichedu, Perambhotlapalem, Donakonda and West Gangavaram and through bullock carts West Veerayapalem.

Due to the recent rains in August and September 1971, the drinking water problem has eased to a considerable extent in this taluk and there is no acute scarcity for drinking water at present.

This year also the rains are quite insufficient in this taluk The sowing of rainfed dry crops has been far below the normal for want of adequate rains. Against a normal extent of Ac. 1,63,412, only an extent of Ac. 84,891 was sown with khariff crops during this year. On account of the dry spell in July and August first fortnight of 1971, the khariff dry crops withered away. Out of the 133 villages of the taluk, 130 villages are affected by drought. The extent sown with rabi crops uptill now is Ac. 21,755 against the normal extent

(7) Levy of heavy penalities on the ayacutdars of Nagarjunasagar Canals in Sattenapalle Taluk Guntur District.

of Ac. 2',301. The condition of the standing crops is fair at present. But a good rain during the current fortnight is necessary for the standing crops to give normal yield. There was no rain durin the first fortnight of Nov. 1971. Most of the tanks in the taluk received sufficient water supply and the water available in the tanks may last for a month. The condition of the paddy crop is fair under these tanks at present. In some villages where the paddy was transplanted late, is affected by post.

In order to provide labour to the labourers, 33 tank works, 94 road works and 11 well woks, estimated to cost Rs. 11,19,250 have been taken up by Panchayat Raj Department. Of these 6 tank work and 1 road work are completed. In addition of these works, repairs to P. W. D. tanks and High way roads estimated to cost about Rs. 3.40 laks are being taken up by the P. W. D. Department. The N. S. canals Division, Kurichedu will also take up works on Main Canal in Darsi taluk to a tune of Rs 1,63,900 from 1st January 1972.

For purchase of founder, an amount of Rs. 2.55 lakhs has been allotted to this taluk for F 1381, of which an amount of Rs. 2.05 lakhs was disbursed upto 15-11-71 and the remaining amount of Rs. .50 lakhs also will be disbursed during the current fortnight.

(Sri. G. Venkat Reddy in the Chair.)

ఇవికాక రిలీఫ్‌వర్క్సు 30 తీసుకోవడం జరిగింది. లేబరు కాంట్రాక్ట్ సొసైటీలకు యివ్వడం జరిగింది. ఇవి కాక నాగార్జునసాగర్ ప్రాజెక్టుకి 5 లక్షల రూపాయలు ప్రొవైడు చేసినాము. నాగార్జున సాగర్ కెనాలు కురుచేడు వగైరా ప్రాంతాలకు 1.63,900 1-1-72 కి తీసుకోబడుతుంది.

Mr. Speaker:—Sri Vavilala Gopalakrishnaiah to call the attention of the Revenue Minister,

7. Levy of heavy penalities on the ayacutdars of Nagarjunasagar Canals in Sattenapalle Taluk Guntur District.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా, నేను మొదట యిచ్చినదానికంటె కొంత తగ్గించేశారు. అందువల్ల కొన్ని వివరాలు చెబుతున్నాను. సత్తెనపల్లి తాలూకాలో 61,800 ఎకరాలు మాగాణి లోకలైజు చేశారు. 1,25,000 ఎకరాలు వెట్ కం డ్రయ్ 1,67,000 ఎకరాలు లోకలైజుచేసి ఉంటే ఈ సంవత్సరం 13 లక్షలు డ్రయి అసెస్మెంటు వచ్చిన దానికిగాను వాటరు రేటు యిచ్చింది 7 లక్షలు. 7 లక్షల మీద పెనాల్టీ 31 లక్షలు వేశారు. అంటే 30 వేల ఎకరాలమీద 30 లక్షలు

(7) Levy of heavy penalities on the ayacutdars of Nagarjunasagar Canals in Sattenapalle Taluk Guntur District.

వేస్తే ఎకరానికి వందరూపాయల లెక్కన ఎక్కడ భరిస్తారు? ఒక విషయం ప్రభుత్వానికి చెప్పవలసిఉంది. లోకలైజేషనులో కొన్ని పొరపాట్లు జరిగాయి. అది ఏమిటంటే ఎక్కడయితే ఎంబాంక్‌మెంటు ఉందో దాని విషయంలో ఆలోచించడం లేదు. దాని ప్రక్కన డ్రైనువేయలేదు కనుక సీపేజి నీరు వస్తుంది, మునిగిపోతుంది. అందుచేత రైతులు చేయక తీరని పరిస్థితి వచ్చింది. లోకలైజు చేసినప్పుడు లోలెవెలు ఏరియాలున్నాయి. హైలెవెలు లోకలైజు చేశారు కాని నీరు ఈ భాగం లోకి వస్తుంది. ఒక పాయింటు అన్నాను. ఇదివరకు జి. ఓ. యిచ్చారు చాలా సంతోషం, క్రి.దివాడికి స్పష్టపరచిగాని లేకపోతే కాలువ కొట్టిగాని తీసుకుంటే రెమిషను యివ్వము అన్నారు. ఒప్పుకుంటున్నాం. రెమిషను విషయంలో కలెక్టరు గారిక్కి పోవచ్చు కదా అంటారు. అసలికి 10 రెట్లు రివిన్యూ డివిజనలు ఆఫీసరు, 5 రెట్లు మరొక ఆఫీసరు విధిగా ఉండాలి. కనుక ప్రభుత్వానికి చెబుతున్నాం. 30 లక్షల రూపాయలు శిస్తు కంటె మించి వసూలుచేస్తే చాలా విపరీతం అవుతుంది. అందువల్ల 31 లక్షల రూపాయలు రెమిట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Sri A. Bhagavantharao :— According to the report of the Collector, Guntur the Land Revenue Assesment and Water Rate in Sattenapalli Taluk for fasli 1380 amount to Rs. 16, 05, 449/- and Rs. 9, 70, 387/- respectively, while the amount of penalties levied for unauthorised irrigation is Rs. 30,33,877/-.

Under the exiting rules, although the District Revenue Officials are competent to remit the penalties in full in respect of first occasion of irregular irrigation, they should necessarily levy a minimum penalty of four times the normal water rate in respect of second and subsequent occasions of irregular irrigation under Class I Sources like Nagarjunasagar project. The above stringent measure in respect of second and subsequent occasions of irreegular irrigation under Class I sources is solely aimed at curbing the unauthorised irrigation and with a view to ensuring orderly distribution of water supply to the authorised ayacut lands under irrigation sources.

It is evident from the penalties levied in Sattenapalli Taluq that the ryots have resorted to unauthorised irrigation on a large scale for more than one occasion and that therefore the penalties levied for such persistent indulgence of unauthorised irrigation will naturally be on the high side,

Orderly utilisation of water for irrigation would be rendered impossible unless the rules regulating the supply of water for irrigation purposes are duly observed by all the ryots concerned and that any

irregular irrigation and tampering with or damage to irrigation works would have to be seriously viewed and severe action taken against the offenders.

గోపాలకృష్ణయ్యగారు చెప్పిన మాట లోకల్ జేషను గురించిపొరపాటు అంటున్నారు. I request the hon. Member to write to me so that......

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—రిలాక్సు చేయండి. అక్రం కొట్టేసిన వాటిని పీనలైజ్‌చేస్తే వద్దనం. విధిలేనప్పుడు చేసినవి కూడా పీనలైజ్ చేస్తున్నారు.

శ్రీ ఎ. భగవంతరావు :—స్పెసిఫిక్‌గా వ్రాసి పంపించండి.

8. Need for rendering help to victims of heavy rains in Warangal.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, వరంగల్లుకు త్రాగడానికి మంచినీరు లేవు అని బాధ పడుతూ వుంటే సిటీలో ఒక నాడు రాత్రి బ్రహ్మాండమైన వర్షమువడి లోలయింగ్ ఏరియాలోని 60 ఇండ్లు కొట్టుకొనిపోయినవి. మాకు మంచినీరు సరఫరా చేస్తే టాంక్ కాచ్‌మెంటు ఏరియాలో ఒక చుక్క నీరు పడలేదు. అది మేన్‌మేడ్, అక్కడ ఒక డిచ్ వుంది. 4,5 అడుగుల లోతు వుండేది. దాని నిండా మునిసిపాలిటీవాడు చెత్తవేసి కప్పివేశారు నీరు పోవడానికని మధ్యలో సన్నగా కల్వర్ కట్టారు. దానినుంచి ఆ నీరు పోలేదు. రైల్వేవారు డబుల్ లైన్ వేస్తామని రెండు కల్వర్ట్స్ కట్టారు. ఆ విధంగా నష్టమయి 50, 60 ఇండ్లు మునిగిపోయినవి. ఇంటెరిమ్ రిలీఫ్ అని 50 రూపాయలు యిచ్చారు. ఇళు కట్టుకోడానికి ఏమీ సహాయము చేయలేదు. ఇట్లా వర్షము పడినప్పుడు లోలయింగ్ ఏరియాస్‌లో మునిగిపోయి దెబ్బ తినకుండా వుండేటట్లు పెర్మనెంటు వర్క్స్ టేక్ అప్ చేయాలి. అక్కడ రైల్వే లెవెల్ క్రాసింగ్‌వుంది. అక్కడ కల్వర్ట్‌వుంది. అది చాల చిన్నగావుంది. దానిని పెద్దది చేయాలని ఇంజనీర్సు కూడ ఒప్పుకొన్నారు. తొందరగా దానిని గవర్నమెంటు టేక్ అప్ చేయాలి. ఇంటెరిమ్ రిలీఫ్ యే కాకుండా ఇళ్లు కట్టుకోడానికి 500 రూపాయల చొప్పున యిప్పించే ప్రయత్నము చేయాలని కోరుచున్నాను. ముఖ్యమంత్రిగారు వచ్చి చూశారు. హెల్ప్ చేస్తామని చెప్పారు.

Sri A. Bhagavantha Rao :—There was unprecedented heavy rain fall in Warangal Town in the early morning hours of 21-10-1971. As a result of this, the water entered into the low-lying, houses, mills and cinema theatre, situated in the' Railway Gate,' 'Kapu wada, and 'Shivanagar' localities of Warangal Town. The roofs of some of the houses, walls of some other houses collpased and the belongings in the houses were washed away.

As an immediate relief, the Collector of Warangal distributed rice at the rate of 12 kg. for each of the affected families on the very night of 21-10-1971 and cash relief of Rs. 50/- for each of the 32 eligible families on 22-10-1971.

For further financial assistance to the families of the affected persons for re-constructing their houses, the Collector of Warangal has addressed the Board of Revenue. The matter is under consideration of the Board. The additional relief to be provided will be finalised as soon as the recommendations of the Board of Revenue are received by the Government.

శ్రీ టి. యస్. మూర్తి :—వెంటనే కలెక్టరు వ్రాశారు. అది బోర్డులోనే వుండిపోయింది. బయటకు రావడములేదు. ఎప్పుడో 15 సం.లకు యిస్తామంటే లాభము ఏమిటి? ఇంటెరిమ్ రిలీఫ్‌గా రు. 50/-లు యిచ్చారు. దానికి నా కృతజ్ఞతలు బియ్యముకూడ యిచ్చారు. కొన్ని ఇళ్లలో కిరాయికి వున్నవారు బియ్యాన్ని, 50 రూపాయలను తీసుకొని బయట వచ్చారు. అసలు ఇళ్ళవారికి ఏమీ దొరకలేదు. ఇటువంటి కొన్ని ఇరెగ్యులారిటీస్ జరిగింది. రెవెన్యూ బోర్డు ఆర్డర్సు తొందరగా తెప్పించి సహాయము చేస్తే బాగుంటుంది. ఈ రెడ్ టేప్‌తో కాగితము పైకి వచ్చేటప్పటికి ఎన్ని సంవత్సరాలు పడుతుందో చెప్పలేము కాబట్టి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

Sri A. Bhagavantha Rao:—I will sse that the ma'ter is expedited.

9. Agitation by the Supervisory staff of the State Bank.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, దీని ప్రారంభమే చిత్రముగావున్నది. ఆంధ్రప్రదేశ్‌లో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ అఫీసు పెట్టాలని చెప్పిన మీద దానిని ఫారమ్ చేసేటప్పుడు అక్కడవున్న ఫైనాన్సు మినిష్టరు కృష్ణమాచారిగారు ఆంధ్రప్రదేశ్ అంతా దాని పర్‌వ్యూలోకి తీసుకురాకుండా చిత్తూరు, నెల్లూరు జిల్లాలను దానినుంచి తప్పించారు. చిత్తూరులోవున్న సుగర్ ఫ్యాక్టరీస్, గూడూరులోవున్న మైనింగ్ ఇంటరెస్ట్సు విషయములో స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, మద్రాసు 9.4 కోట్లు పెట్టుబడి పెట్టారని అది ఎక్కడకు పోతుందో అని ఆ 2 జిల్లాలను తప్పించారు. ఇది ఎప్పుడూ జరుగుతున్నది. సౌత్ సెంట్రల్ రైల్వే ప్రారంభించినప్పుడు బరన్ ఓర్ మద్రాసుకు రాదని గుంతకల్లును తప్పించినట్లే ఇది కూడ చేశారు. ఏదో ఒకటి పెట్టారు. దానిలో ఎంప్లాయిమెంటు ఆపర్‌చ్యూనిటీస్ వస్తాయేమో అంటే ఈ మధ్య జరిగిన రిక్రూట్‌మెంటులో 30 మందిని సూపర్‌వైజరీ స్టాఫ్‌ని తీసుకొంటే

దానిలో 17 మందిని మద్రాసునుంచి తీసుకువచ్చి పెట్టారు. ఇది చాల అన్యాయము అంటే మొన్న మొన్ననే 5 మందిని సస్పెండ్ చేశారని పేపరులో చదివాము. ఇక్కడ వున్నవారికి అపర్చ్యూనిటీస్ లేకుండా చేసారు. రూరల్ బ్రాంచీలు ఓపెన్ చేయాలి. తెలుగులో వ్యవహారము నడవాలి. అందరికి అప్పులు యివ్వాలన్నప్పుడు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంట్రల్ ఆఫీసు వచ్చిన తరువాత మన రాష్ట్రములో రూరల్ ఏరియాస్‌లో ఎన్ని బ్రాంచీలు పెట్టారు? మంత్రిగారు కనుక్కొంటే తెలుస్తుంది. రూరల్ బ్రాంచీలు కెనరా బ్యాంక్ వారు, సెంట్రల్ బ్యాంకువారు ఓపెన్ చేస్తున్నారు. తప్ప వీరు చేయడములేదు. మద్రాసునుంచి 17 మందిని తీసుకొనివస్తే వారు సెంట్రల్ ఆఫీసులోనే వుంటారు. వారికి ఇంగ్లీషుతప్ప తెలుగురాదు. రూరల్ ఏరియాస్‌కి వెళ్ళాలి అంటే వెళ్ళరు. ఇక్కడున్న ప్రమోషను అపర్చ్యూనిటీస్ మన వారికి పోతున్నవి. అసలు జాబ్ ఆపర్చ్యూనిటీస్ తక్కువ అనుకొంటే ఇది ఒకటి. సెలక్షన్ కమిటీ అని వేశారు. రిటెన్‌టెస్ట్‌పెట్టి 50 మందిని సెలెక్ట్‌చేశారు, ఓరల్ ఎగ్జామినేషనులో 37 మందిని కొట్టి పారవేసి 13 మంది సెలక్టుచేశారు. మిగతా 17 మందిని మద్రాసునుంచి తీసుకువచ్చారు. లేనిపోని సాకులతో స్టేటుబ్యాంక్ మేనేజరు శాంక్షన్ ఒక స్టేటుమెంటు యిచ్చారు. స్టేట్ బ్యాంక్ ఇండియాను పెట్టడమే ఒక పద్ధతిలో పెట్టకపోయినా దానిలోని జాబ్ అపర్చ్యూనిటీస్‌ని పాడు చేయడము జరుగుతోంది. మంత్రులు వింటారు. యాక్షను తీసుకొంటాము అంటారు. మీరు సత్యాగ్రహము చేయండి అని ఎవరో చెప్పారు. స్టేట్‌బ్యాంక్ ముందు ఫైనాన్స్ మినిష్టరు భగవంతరావుగారు సత్యాగ్రహముచేస్తే తప్ప లేకపోతే జరిగే పరిస్థితి కన్పించడము లేదు. గట్టి పట్టుబట్టి మంత్రులదగ్గర దమ్ము వుందని చూపించకపోతే జరిగేది కాదు కనుక గట్టి కృషిచేయాలి. జవాబు చెప్పాము. పీడ వదిలించుకొన్నాము అనేది కాకుండా చాల అన్యాయాలు జరుగుతున్నప్పుడు హృదయములో ఫీల్ అయి చేయాలని కోరుచున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :—అధ్యక్షా, ఈ విషయములో గౌరవ సభ్యులు చెప్పిన చాల ఉద్దేశ్యాలతో మేము కూడ ఏకీభవిస్తున్నాము. అయితే ఈ ఉద్యోగాలు యిచ్చే విషయములో కాని ఎవరెవరు ఉద్యోగాలలో సెలక్టు చేయబడాలి అనే దానిమీద అంటే అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్‌లో మనము జోక్యము చేసుకొనే అవకాశము లేదని మనవి చేస్తున్నాను. బ్యాంకింగ్ సెంటర్ సబ్జెక్ట్ కనుక అడ్మినిస్ట్రేటివ్ మేటర్స్‌లో మనము ఎంతవరకు జోక్యము చేసుకోగలము అనేది చాల నిదానముగా ఆలోచించవలసిన విషయము. గౌరవ సభ్యులు చెప్పిన అభిప్రాయాలను వారు మనస్సులో వుంచుకొని చేస్తారని భావిస్తున్నాను. నెల్లూరు, చిత్తూరు జిల్లాలను కలపడము విషయముగాని.

రూరల్ ఏరియాస్‌లో బ్రాంచి ఆఫీసులు పెట్టడము విషయము కాని పాంసీ మేటర్స్ కాబట్టి గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో చెక్ అప్ చేయవచ్చును.

శ్రీ టి. యస్. మూర్తి :—అధ్యక్షా, ఇక్కడ హెవీ ఇండస్ట్రీస్ పెట్టారు. కాని వాటిల్లో మనవాళ్ల రిక్రూట్‌మెంటు గుండుసున్న. మన గవర్నమెంటుకు పర్వ్యూ లేదు అంటే ఏమి చేస్తున్నట్లు పట్టుబట్టాలి. అల్లరి చేయాలి. గడబడ చేసి సంపాదించాలి.

శ్రీ ఎ. భగవంతరావు :— సెంట్రల్ ప్రాజక్టు గురించి చాలసార్లు పాత ముఖ్యమంత్రిగారు ప్రకటించిన విషయాలు అందరికి తెలుసు. ఆ లైనులో థింక్ చేయడానికి ప్రయత్నము చేయవలసి వుంటుంది. ముఖ్యమంత్రిగారికి చెప్పాను పిలచి మాట్లాడుదాము అన్నారు. బహుశా పర్స్యూ చేయడానికి వీలు వుంటుందనుకొంటాను.

(10) Stoppage of famine relief works by the Bloc Development Officer, Besthavarappet Samithi, in Ongole District.

శ్రీ సిహెచ్. వెంగయ్య :—అధ్యక్షా, కొన్ని లక్షల రూపాయల కరువు పనులు జరుగుతున్నవి. ఓంగోలు జిల్లా కలెక్టరు కొన్ని వందల పనులు యిచ్చారు. జరుగుతున్నవి. ఎన్నడూ లేనిది బెస్తవారపు పేటలో విచిత్రమైన సంఘటన జరిగింది. ఫామిన్ వర్క్స్ చేయకూడదని కోర్టువారు ఇంజన్‌క్షన్ యిచ్చారు. ఎందుకు జరిగింది అంటే 15-10-71 న కలెక్టరు కొన్ని పనులు శాంక్షను చేశారు. 20 వ తేదీన All works, road & well works, should be got executed through the Sarpanceh and all irrigation work through major ayacutdars. అని అందరి బి. డి. ఓస్ కి సర్క్యులర్ యిచ్చారు. అది 20 తేదీన జరిగిది, అన్ని వర్క్సుకి వర్క్ ఆర్డరు యిస్యూచేశారు. కొన్ని పర్టిక్యులర్ ఆర్డర్సుకు వర్క్ ఆర్డరు ఇస్యూ చేయకుండా 30-10-71 నాడు లేబరు కంట్రాక్టు సొసైటీ ఎగ్జిస్టెన్స్ లోకి వచ్చినది అని 2-11-71 నాడు ఆ వర్క్స్ యిచ్చారు. లేబరు కంట్రాక్టు సొసైటి వున్నట్లు ఒకరాత్రి లోనే మెంబర్సును ఎన్‌రోల్ చేయడము. షేర్ కేపిటల్ కట్టినట్లుగా చూపించి ఆ సమితిలోని 3 పంచాయతీలకు సంబంధించిన వర్క్స్ ఆ బి. డి. ఓ. దానికి వర్క్ ఆర్డరు యిచ్చారు. దానిమీద The Sarpanches have gone to the Court and the Court said that the B. D. O. has acted quite irregularly against the G. O. in force and an injunction restraining the execution of the works was passed by the Court.

The B. D. O. is responsible for the formation of the society which is said to be a bogus one. Its president is a big businessman. There is no labour there. ఇది జరిగిన విషయం. కరువుపనుల ప్రాముఖ్యత అవి ఎంత త్వరగా జరగాలనేది మీకు తెలుసు. కలెక్టరుగారికి చెప్పుకొని ఫండ్స్ శాంక్షన్

చేసుకొనివస్తే బి. డి. ఒ. ఇలా చేస్తున్నారు. బి. డి. ఒ, ఇరెగ్యులర్‌గా యాక్ట్ చేయటమేగాక వెనుక కొంతమందిని పెట్టుకొంటున్నారు. He is responsible for the formation of the society which is said to be a bogus one there. Its President is a big business man there. There is no labour there. ఈ విధంగా ఓవర్‌నైట్ ఫారంచేశారు. లేబర్ కోపరేటివ్ సొసైటి నప్పిషప్ సర్కిమ్ స్టాన్సెస్‌లో పుట్టింది కనుక ఆ పనులు జరుగకుండా చూడాలని, ఇందరి సర్పంచ్‌లకు ఇచ్చినట్లుగానే ఇక్కడ కూడా ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

Sri A. Bhagwantharao :— The execution of the following works under d rought Relief in Bestavaripet Samithi Area was entrusted to the Labour Contract Co-operative Society, Yachavaram in pursuance of the general instructions issued by the Board of Revenue in this regard :—

"Formation of the road from Yachavaram to Bommalingam in three reaches;

Formation of Potharajupet-Lingamayyachoram Road..... "

శ్రీ సిహెచ్. వెంగయ్య :—ఈ సొసైటి ఎప్పుడు పుట్టింది ? కలెక్టరుగారు ఇచ్చి: ఇన్‌స్ట్రక్షన్స్ ప్రక్కకు పెట్టి చేస్తే ఏమిటి ?

శ్రీ ఎ. భగవంతరావు :—సొసైటి ఫలానా తేది పుట్టిందనేది వివరాలు లేక పోయినా ఇది కోర్టుకు వెళ్ళింది. కోర్టువారు ఇంజక్షన్ ఇచ్చారు. అది వెకేట్ చేయవిదే సమితి ప్రెసిడెంటుకు ఇవ్వాలా, సొసైటీకి ఇవ్వాలా అనేది తేలదు. ఇంజక్షన్ వెకేట్ చే.ాక పరిశీలిస్తామని మనవి చేస్తున్నాను.

(Dr. T. S. Murthi in the Chair)

(11) Failure to recognize Pathikonda taluk in Kurnool District, as famine-affected area.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :— అనావృష్టి కారణంగా పత్తికొండ తాలూకాలో కరువు ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వంవారు, పత్రికా విలేఖరులు వచ్చి చూశారు. వారంతా దుర్భిక్షం వుందని ఒప్పుకొన్నారు. 3½ లక్షల రూపాయల పనులకు ప్రపోజల్స్ మమ్మల్ని అడిగారు. మేము పంపితే లక్ష 60 వేల రూపాయల కరువుపనులు శాంక్షన్ చేశారు, అక్కడ గత రెండు సంవత్సరాలమంచి పంటలు లేవు. రోడ్డు పనులు ప్రారంభించటానికి టెక్నికల్ శాంక్షన్, ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చేటప్పటికి ఆలస్యం అయితే ఆలోగా కూలీలకు పని వుండటంలేదు. కూలీలంతా ఆర్థాకలితో

పడుతున్నారు. ఆకలిమరణాలు కూడా సంభవిస్తున్నాయి. ఒకటి, రెండు మైళ్ళ రోడ్లు శాంక్షన్ చేయటంవల్ల ప్రభుత్వం కరువు పరిస్థితి ఎంతో తేలిగ్గా చూస్తున్నట్లు కన్పిస్తున్నది. ఆ చిన్నపని కాగానే మరల పని వుండటంలేదు. ఒక రోడ్డు పని శాంక్షన్ అయినా పొలం స్వంతదారు అడ్డుపెట్టగానే పని ఆగిపోతున్నవి. అందువల్ల ప్రభుత్వం వెంటనే కరువు ఏర్పడిందని ప్రకటించి పొలం స్వంతదారు ఇచ్చినా ఇవ్వకపోయినా, ప్రభుత్వమే ఎక్వైర్ చేసి రోడ్డు పనులు చేయించాలి. కంట్రాక్టర్లకు పని అప్పగించటం వల్ల వారే సగం డబ్బు తింటున్నారు కనుక ప్రభుత్వమే పని చేసేవారి ద్వారానే డైరక్టుగా చేయించాలని మనవి చేస్తున్నాను. శాంక్షన్ చేసినా లక్ష 20 వేలు చాలదు. దానిని ఎక్కువ చేయాలి. కరణాలు, తహసిల్దారు మామూళ్ళు పుచ్చుకోకుండా, ఆలస్యం చేయకుండా త్వరగా సాంక్షన్ చేసేట్లుగా ఉత్తర్వులు ఇవ్వాలని, కనీసం 15 లక్షలైనా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :—అధ్యక్షా, ఈ పత్తికొండ తాలూకాలో 73 గ్రామాలలో 18 బ్లాక్ సాయిల్ విలేజెస్. మిగతావి రెడ్ సాయిల్ విలేజెస్. రేన్ ఫాల్ కూడా జూన్, జులై, ఆగస్టులలో కూడా నార్మల్‌గా వుంది. అక్టోబరులో కొంచము పర్వాలేదు. ఈ పరిస్థితులు అన్ని సర్వే చేసిన తరువాత కలక్టరుగారు పత్తికొండ తాలూకాను యాజ్ ఎ డ్రౌట్ ఎఫెక్టెడ్ ఏరియాగా ట్రీట్ చేశారు. చేసి రిలీఫ్ వర్క్సు క్రింద పంచాయతిసమితి వర్క్సు 33 కి 5 లక్షల 71 వేలు సాంక్షన్ చేశారు. జిల్లా పరిషత్తు వర్క్సు క్రింద 9 కి లక్ష 75 వేలు సాంక్షన్ చేశారు. అంతేగాక ఈ డిస్ట్రిక్ట్ తక్కావీ లోన్స్ క్రింద జిల్లాకు 8 లక్షలు ఎలాట్ చేసివుంటే, అందులో 2.25 లక్షలు ఒక్క ఈ తాలూకాకే ఎలాట్ చేయడము జరిగింది. అందుచేత ఎలాట్‌మెంటు బాగానే జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు దీనిని ఎఫెక్టివ్‌గా యింప్లిమెంటు చేయడానికి యిన్‌స్ట్రక్షన్స్ యిస్తాము.

## ANNOUNCEMENT

re : Postponement of Calling Attention Motion re : Issue of pattas to people cultivating banjar land in Visakhapatnam Tq.

శ్రీ ఎ. భగవంతరావు :— విశాఖపట్టణం కలెక్టరు నుంచి దీనికి సంబంధించిన యిన్‌ఫరిమేషన్ రాలేదు. వియ్ కేన్ టేకిట్ యి టుమారో.

శ్రీ పి. సన్యాసిరావు :— నేను 23 వ తేదీన యిచ్చాను. ఇంతవరకు ఇన్ఫర్మేషన్ రాలేదంటే ఎలా ?

Mr. Chairman :— I will call it tomorrow.

## GOVERNMENT BILLS

The Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1971.

Sre A. Bhagavntharao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1971) be taken into consideration.

Mr. Chairman :— Motion moved,

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు:—అధ్యక్షా, ఈ ఎప్రోప్రియేషన్. ప్రభుత్వమువారు యిచ్చి లక్షల రూపాయలు తిరిగి యీ సంవత్సరము ఖర్చు కొరకు కోరుతున్నారు. ఈనాడు మన రాష్ట్రములో తిరిగి ఒకసారి మన రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్ర సమస్యల పరిష్కారము కొరకు ప్రజల అవసరాలకొరకు డబ్బులు ఖర్చుపెట్టే సందర్భంలో కొన్ని ముఖ్యమైన విషయాలను ప్రభుత్వానికి యీ శాసన సభ ద్వారా మనవిచేసుకోవలసిన అవసరం వుంది. ఎంతవరకు యీ ప్రభుత్వము ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అన్ని రంగాలలో అనేక సమస్యలతో సతమతమౌతున్న ప్రజల సమస్యలను పరిష్కారము చేయడానికి ప్రభుత్వము నిర్ణయము చేసుకొని అమలులో పెట్టబోతుందనే విషయాన్ని కూడా ప్రజలు చాలా ఆందోళనతో ఎదురు చూస్తున్నారు. మనము చూస్తున్నాము. ఈ మధ్యన ప్రభుత్వం మారింది. బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం మారి పి. వి. నరసింహారావుగారి నాయకత్వం వచ్చింది. మార్పులు చాలా అవసరము. దేశములో అనేక రంగాలలో మార్పులు చాలా అవసరము. కాని ఏ మార్పు వచ్చినా, అది ప్రజాహిత కార్యక్రమాల నిర్వహణకై ప్రజల సమస్యలను వరిక్రొత్త పంథాలో నడిపించడానికి తోడ్పడాలని అందరు కోరుతారు. బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వము వున్న కాలములో, వారు వారి మంత్రివర్గము అనుసరించిన అనేక విధానాలను విమర్శిస్తూ, సమస్యలను పరిష్కారము చేయడములో అందులో మౌలికమైన సమస్యలను పరిష్కరించడం లేదని, అందులో కాంగ్రెస్‌పార్టీ యావత్తు భారత దేశములో చాలా ముఖ్యమైన సంస్కరణలను తేబోతున్నామని పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలో చేసిన వాగ్దానాలను ఏ మాత్రము అమలుపరచే పంథాలో ప్రభుత్వం లేదని విమర్శించడము జరిగింది. ఆ ప్రభుత్వము మారి క్రొత్త ప్రభుత్వం వచ్చిందంటే, ప్రజల దృష్టితో చూస్తే, యీ ప్రభుత్వము ప్రజల సమస్యలను అర్థము చేసుకొని పరిష్కారము చేసే పంథాలో పడిందా లేకపోతే బ్రహ్మానందరెడ్డి నాయకత్వములోని పంథాలో మార్పు తీసుకవచ్చిందా ? తెస్తే ఏ విధంగా తెచ్చిందనే విషయాలు చాలా ఆసక్తితో ప్రజానీకము చూస్తున్నది. ఈ రెండు మాసాలలో చూస్తే ఏ మాత్రము చెప్పుకోదగినటువంటి మార్పు కనబడము లేదు. ఈ ప్రభుత్వం ప్రజల సమస్యలను అర్థము చేసుకోడానికి ప్రయత్నము చేసినట్లు కనబడడము లేదు. కారణము ఏమిటి ? ఏ వుద్దేశముతో యీ మార్పు వచ్చింది ? ఏ పంథాతో మీరు కార్యక్రమాన్ని నిర్వహించడానికి పూనుకున్నారనేది చూస్తే, యిందులో క్రొత్తదనము లేకపోగా కాంగ్రెస్ పార్టీ తమలో వున్న ముఠా వ్యవహారాలలో చిక్కుకొని, ఈ వ్యవహారాలను పరిష్కారము చేసుకోడానికి నిరుద్యోగులుగా వున్న కొంతమంది నాయకులకు మళ్ళీ వుద్యోగము కల్పించడానికి, వుద్యోగములో వున్నవారిని కొంతమందిని తొలగించడానికి.

ఈ ముఠా గ్రూపు కార్యక్రమాల నిర్వహణకొరకు తమ పార్టీయొక్క అంతరంగిక వ్యవహారాలను సర్దుబాటు చేసుకోడానికి ఈ కార్యక్రమాలు చేస్తున్నారు. ఆ విధంగా చేయడమే గాదు. ప్రజలకు బ్రహ్మాండమైన వాగ్దానాలుచేస్తూ, మేము చాలా ముఖ్యమైన మార్పులు తీసుకవస్తున్నామని, ఆ మార్పులు తేవడానికి ఈ మార్పులు తీసుకవచ్చామని చెబుతున్నారు. కాని ఆచరణలో మళ్ళీ ఒకసారి ప్రజలకు చేసిన వాగ్దానాలను భంగము చేయడము తప్పచేసిన క్రొత్త కార్యక్రమాలు ఏమీ లేవు. సమస్యలు పేరుకొనిపున్నాయనే విషయాన్ని కొత్తగా జ్ఞాపకము చేయవలసిన అవసరము లేదు. ఇందిరా గాంధిగారు దేశవ్యాపితముగా పర్యటన చేసి, మొత్తము భారతదేశములో జనసామాన్యములో కొన్ని ఆశలు వురికొల్పారు. తీవ్రమైనటువంటి సమస్యలు వున్నాయని, వాటి పరిష్కారానికి రాజ్యాంగ సవరణతోపాటు యితమిద్ధమైనటువంటి అనేక లెజిస్లేషన్స్‌ను తీసుకవచ్చి, ప్రతి రాష్ట్రములో చాలా ముఖ్యమైన మార్పులు తీసుకవస్తామని చెప్పారు. మొదటి విషయము జ్ఞాపకము చేస్తాను. భూసంస్కరణల సమస్య. భూసంస్కరణల విషయములో ముఖ్యమంత్రుల సమావేశము జరిగింది. ముఖ్యమంత్రులు ఒక సబ్‌కమిటీని వేశారు. ఆ సబ్‌కమిటీ ఆలోచనచేసి ఒక నిర్ణయానికి వచ్చింది. సబ్‌కమిటీ నిర్ణయాన్ని ప్లానింగ్ కమీషన్ అంగీకరించింది. కేంద్ర మంత్రివరము, కేంద్ర పార్లమెంటరి బోర్డు అంగీకరించి మొత్తము దేశములో ప్రచారము చేయడము జరిగింది. మొదటి రకమైన సోర్సెస్ అఫ్ యిరిగేషన్ క్రింద 10 ఎకరాల నుండి 18 ఎకరాలు, మెట్ట భూమి అయితే 30 ఎకరాల నుండి 54 ఎకరాలు, అంతకుమించి భూములు ఏ భూకామందు దగ్గర వుంచమని, అటువంటి తీవ్రమైన భూసంస్కరణలు తీసుకవస్తామని కేంద్రము నుండి అనేకసార్లు ప్రచారము చేయడము జరిగింది. పి. వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రి పదవి స్వీకరించిన రోజున అనాటి సాయంత్రము రేడియోలో ప్రసారము చేస్తూ, కేంద్ర ప్రభుత్వము సూచించిన మేరకు తీవ్రమైన భూసంస్కరణలు అమలు పరచి యీ రాష్ట్రములో చాలా ముఖ్యమైనటువంటి మార్పులు తీసుకవస్తామని వాగ్దానము చేశారు. ఆశ్చర్యము ఏమంటే, యీనాటివరకు శాసనసభలో ఏలాంటి భూసంస్కరణలు చేబడుతున్నాయో, ఎటువంటి కార్యక్రమాలు తలపెట్టారో పైకి చెప్పలేదు, పైగా వారికి జ్ఞాపకము చేస్తే, మొన్న సెలవిచ్చారు. యిదివరకే భూముల చట్టము తీసుకవచ్చాము. ఎగ్జమ్ప్షన్స్‌ను తొలగించడము అయింది. పోయిన శాసనసభలో తొలగించిన ఎగ్జిమ్ప్షన్స్‌ను అమలుపరిస్తే అదే పెద్ద కార్యము అవుతుంది అన్నారు. దీనివల్ల సంస్కరణలు వస్తాయన్నారు. ఇంక చేసేది ఏమిలేదు అన్నారు. ఇవి గనుక భూసంస్కరణలు అయితే, యీ భూసంస్కరణల దృష్టితో వారు యీ రాజ్యాన్ని పరిపాలించాలనుకుంటే, యీ దృక్పథముతోనే యీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానాలు చేసినట్లయితే, యీ కొత్తగా వచ్చినటువంటి మంత్రివర్గము ఆంధ్ర రాష్ట్రం యొక్క ప్రజలు చిరకాలముగా వేచి వున్నటువంటి సమస్యలను

పరిష్కరించడములో విఫలత చెందిందని స్పష్టంగా చెప్పదలచుకున్నాను. ప్రజల సమస్యలను మరిచేపోతున్నారని చెప్పదలచుకున్నాను. అందుకని యీ ప్రభుత్వ విధానాలను నేను నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాను. భూసంస్కరణల విషయములో ఈ ప్రభుత్వము గనుక యిట్లా బాధ్యతారహితంగా వ్యవహారము చేస్తే యీ రాష్ట్ర ప్రజలు, రైతాంగము యీ ప్రభుత్వముపట్ల ఎటువంటి ఆదరముగాని అభిమానము గాని చూపించరు. చూపించకూడదని నేను స్పష్టంగా మనవి చేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రములో లక్షలాది రైతాంగం, వ్యవసాయ కూలీలు వున్నారు. అయితే భూమి ఎక్కడి నుండి వస్తుంది అంటారు. గ్రామాలలో 100, 200, 500, 1000 ఎకరాలు గల భూస్వాములు వున్నారు. అయితే వారు ఎక్కడికక్కడ యీ ప్రాంతములోనేగాక ఆంధ్ర ప్రాంతములో కూడా భూములు బినామి ట్రాన్స్‌ఫర్స్ చేసుకుంటున్నారు. ఆశ్చర్యకరమైన విషయము ఏమంటే. ఆంధ్ర ప్రాంతము నుండి వచ్చిన వార్తలు— కృష్ణా, గుంటూరునుండి— ఏమి చెబుతున్నాయంటే — ఒక కుటుంబము అంటే అయిదుగురు సభ్యుల యొక్క సమిష్టి కుటుంబము అని దాని క్రింద భూమి లెక్కలోకి తీసుకుంటారు గాబట్టి ఒక కుటుంబముగా మేము లేమని భర్త భార్యకు, భార్య భర్తకు విడాకులు యివ్వడము జరుగుతోంది. ఇట్లా విడాకులు యిచ్చి ఎవరి పేర వారు భూములు పెట్టుకుంటున్నారు. భూస్వామ్యవర్గాలు, తమ ఆస్తులను రక్షించుకోడానికి, సభ్యతా సంస్కృతిని కాలదన్ని, నీతి నిజాయితీలను ఉల్లంఘించి భార్యాభర్తలు విడాకులు యిచ్చుకున్నట్లు ప్రకటించడమంటే, ఎంతగా దిగజారిపోయినారో ఆలోచించండి. తెలంగాణా ప్రాంతములో కూడా 1952—53 లలో ఏ విధంగా అయితే భూస్వాములు తమ భార్యా బిడ్డల, బంధువుల పేర బినామి పంపకాలు చేసుకున్నారో, యిప్పుడు అలాగే గ్రామాలలో భూముల అమ్మకాలు జరుగుతున్నాయి. చేసిన ప్రచారమల్లా భూస్వాములు జాగ్రత్తపడి భూములు అమ్ముకొని డబ్బుచేసుకోవడానికి తప్ప భూ సమస్యను పరిష్కారం చేసి భూస్వాముల దగ్గర ఉన్న అదనపు భూమిని తీసుకొని పేద రైతాంగానికి, వ్యవసాయ కూలీలకు పంచే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేదు. భూస్వాములు తమ భూములన్నీ అమ్మకొని డబ్బు చేసుకొనడానికి అనేక కార్యక్రమాలను ఈ ప్రభుత్వమే స్వయంగా భూస్వాములకు అందిస్తున్నది. అటువంటి కార్యక్రమాలకు ప్రభుత్వం తలపెట్టింది. కాబట్టి భూసంస్కరణల సమస్యను ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయింది. తక్షణమే ఒకవేళ ఏమైనా ఈ సమస్యను పరిష్కరించాలని అనుకుంటే యిప్పటికైనా సమయం మించిపోలేదు. శాసనసభ లేకపోయినా ఆర్డినెన్సు ద్వారా అయినా ప్రభుత్వం వెంటనే భూసంస్కరణలకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి నిర్దిష్టమైనటువంటి చర్యలు తీసుకోవడానికి కార్యక్రమాలు వేసి అవి అమలు జరిగేట్లు కఠినమైన చర్యలు తీసుకోవాలి. అన్యాక్రాంతాలు, అమ్మకాలు పైన నిషేధంపెట్టి ఈ భూ సమస్య పరిష్కారానికి పూనుకోవాలని మనవిచేస్తున్నాను.

అటువంటి చర్యలు చేస్తేనే ఈ దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమానికి ఏమైనా పునాదులు ఉంటాయి. ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు జరుపుకోవడం, ఓట్లు సంపాదించుకోవడం, సీట్లు ఎక్కడమే కాదు. ప్రజాస్వామ్యం అంటే ఒక జీవిత విధానం. ప్రజాస్వామ్యం అంటే ఒక విధమైన ప్రత్యేక సంస్కారాన్ని దేశంలో ప్రవేశపెట్టడం. దానికి ప్రాతిపదికదేశంలో ఈ ఫ్యూడల్ భూస్వామ్య విధానాన్ని లేక గుత్తపెట్టుబడి దారి విధానాన్ని తొలగించిదాని స్థానే మధ్యరకమైనటువంటి, చిన్న తరగతిరకమయి నటువంటి ప్రజలను ప్రోత్సాహం చేసి దేశంలో ఒక విధమయిన ప్రజాభివృద్ధికొరకు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం వాతావరణం సృష్టించడమే ప్రజాస్వామ్యానికి మూలం. కాబట్టి ప్రజాస్వామ్యాన్ని ఏ మాత్రం వాస్తవిక జీవితంలో అన్వయించకుండా ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు, అధికారాలు అనే పద్ధతిలోనే దానిని ఒగించి అంతవరకే పరిమితం చేసి మొత్తం సాంఘిక జీవితాన్ని ఇప్పటికే భూస్వాముల, గుప్పెట్లో, భూస్వాముల పిడికెల్లో పెట్టేటటువంటి వాదన ఉందే అదిమాత్రం ప్రజాస్వామ్య పద్ధతి అని అనిపించుకోవడానికి లేదు. ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను మనం ఏమాత్రం ప్రోత్సాహం చేయాలనుకున్నా ఈ సంస్కరణలు తీసుకొనిరావ డానికి ప్రభుత్వం వెంటనే కార్యక్రమాలు వేసుకోవాలని మనవిచేస్తున్నాను. ఆ తరువాత ముఖ్యమైనటువంటి సమస్య వ్యవసాయ కార్మిక సమస్య. ఇప్పుడు మన దేశంలోని ప్రజలు దారిద్ర్యావస్థలో దీనావస్థలో ఉన్నారు. మన గ్రామసీమలలో ఉన్నటువంటి లక్షలాది వ్యవసాయ కార్మికులు అన్నివర్గాలకంటే చాలా ఘోరమైన ఆర్థిక జీవితం. దుర్భరమయిన జీవితం గడుపుతున్నారు. నేను స్వయంగా కొన్ని జిల్లాలలో కొన్ని గ్రామాలు తిరిగి చూసివచ్చాను. అప్పుడే గ్రామాలలో వ్యవసాయ కార్మికులకు ఒక పూట భోజనం చేయడం మరొకపూట భోజనం లేకుండా పస్తు ఉండటం జరుగుతున్నది. ఇప్పుడు ప్రభుత్వం చేపట్టిన డ్రాట్ రిలీఫ్ కార్యక్రమాలలో అనేక కార్యక్రమాలు తీసుకొని జీతాలు ఇస్తున్నాము, రోజుకు 3, 5 రూపాయలు సంపాదించుకుంటున్నాము అని చెబుతున్నారు. రోజుకు 3, 5 రూపాయలు సంపాదించుకుంటున్న అదృష్టవంతులు మొత్తం జిల్లాలలో ఏ 10, 15 ప్రాంతాలలో లేక 50, 60, 100 గ్రామాలు కావచ్చు. వెయ్యి గ్రామాలు ఉన్న ఒక జిల్లాలో ఎక్కడో ఒక 100 గ్రామాలలో అక్కడి కార్మికులకు కొద్దిపాటి సదుపాయం కలుగుతూ ఉంటే మొత్తం జిల్లా వ్యాప్తంగా లక్షలాది కార్మికులకు ఈ నాడు జీతాలు దొరుకుతున్నాయనే నిర్ణయానికి రావడం జరిగింది. ఇది ఆత్మవంచన తప్ప ఇంకొకటికాదు. కాబట్టి వెంటనే ఈ కరువు పరిస్థితులలో సమస్యను పరిష్కరించడం అనే దృష్టితోనే కాకుండా మొత్తం వ్యవసాయ కార్మికుల సమస్య ఏమిటి అని చూడాలి. లక్షలాది వ్యవసాయ కార్మికులకు ఈనాడు ప్రతి రోజూ రూపాయి, రెండు రూపాయలు కూడా గిట్టుబాటు కావడం లేదు. సంవత్సరం మొత్తంపైన వానికి ఎన్ని రోజులు వ్యవసాయపు కూలి పని దొరుకుతు

తున్నదని అంటే 360 రోజులలో కనీసం 100. 150 రోజులు పని లేకుండా 10 లక్షలమంది దాకా స్త్రీలు, పురుషులు ఉన్నారు. వ్యవసాయ కార్మికచట్టం ఏమయినది. కనీసవేతనాల చట్టం ఏమయినది ? ఎందుకు కనీసవేతనాల చట్టం అమలు పరచేటటు వంటి కార్యక్రమాలకు పూనుకోరు. కొన్ని సంవత్సరాల క్రిందట 25 రూపాయలు రేటు నిర్ణయించారు. ఆ రు. 25 లు సరిపోతాయా ? నెలకు ఒక కార్మికునికి రు. 25లు ఉండాలనే సిద్ధాంతం ఇప్పటికి ప్రభుత్వం నమ్ముతుందా ? అది అమలులోకి రాగలుగు తుందా ? ఆ చట్టం కూడా అమలులో పెట్టలేదు. అమలు పరచడానికి నేను ప్రభుత్వానికి, మంత్రులకు, లేబర్ మినిష్టరుగారికి, రెవిన్యూ మినిష్టరుగారికి మనవిచేశాను. లేబర్ డిపార్టుమెంటు ఉందని మీరు అంటారు. గవర్నమెంటు చేస్తుందని లేబర్ డిపార్టుమెంటువారు అంటారు. కాని ఎక్కడా ఏ రంగంలో కూడా వ్యవసాయ కార్మికులకు కనీసపు జీతాలు ఇస్తున్నారా లేదా అనే అనే పర్యవేక్షణ చేసి, పరిశీలన చేసి భద్రత కల్పించినటువంటి నాధుడు లేడు. ఈనాడు రు 25 లు కాదు కదా 50, 75 రూపాయలు కనీసవేతనం నిర్ణయించినప్పటి కిని వ్యవసాయ కార్మికులు జీవితం గడపడం చాలా దుర్భరంగా ఉంది. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు కనీసవేతనాల చట్టాన్ని తీవ్రంగా సంస్కరించి దానిని అమలు పరచడానికి ఎందుకు ప్రయత్నం చేయదు. ప్రభుత్వం యొక్క నిత్య కార్యక్రమాలలో, పద్ధతులలో ఎందుకు ఆలోచించడం లేదు. ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల ప్రయోజనాలే తమ ప్రధాన కర్తవ్యమని భావించే మనస్తత్వంలో లేదు. ఆ మనస్తత్వం లేకపోవడంవల్లనే వారి వర్గతత్వం ఉంది. ఎప్పటికి భూస్వాము లకు ప్రమాదం వచ్చిందా, పెట్టుబడిదారులకు ప్రమాదం వచ్చిందా, పెత్తందారులకు నష్టం వచ్చిందా, వారి అధికారానికి భంగం కలిగిందా అనేటటువంటి ఆలోచనే తప్ప ఇంకొకటి లేదు. వారికి భంగం కలిగినచోట్లలో వెళ్ళి వారికి రక్షణ చేయడం అవసరం అయితే పోలీసు సహాయం చేయడం తప్ప మరొక పని మీరు చేయడం లేదు. ఈనాటికి కూడా అనేక గ్రామాలలో ప్రభుత్వం యొక్క యంత్రాంగంలో ముఖ్య మైనటువంటి అవయవంగా ఉన్నటువంటి పోలీసు శాఖ పేద ప్రజలకు వ్యతిరే కంగా, భూస్వాములకు అనుకూలంగా తోడ్పడుతున్నది. ప్రతిరోజూ పిటీషన్ ద్వారా మంత్రులకు ఇస్తూనే ఉన్నాము. ఎకరము, రెండు ఎకరాలు బంజరు భూమి సాగుచేసుకొనే వారిని లేక నాలుగు ఎకరాలు కౌలు భూమి చేసుకొనేవారిని అక్కడ ఉండే భూస్వాములు వచ్చి ఇబ్బందులు పెడుతూ ఉంటే పోలీసులు భూస్వాములకు సహాయం చేస్తున్నారు. పేదవారు అప్లి కేషన్సు ఇస్తే వినిపించుకొనేవారులేరు. ఈ పోలీసు డిపార్టుమెంటు అంతా ధనిక వర్గాలకు, స్వార్థం కలిగినటువంటి వాళ్ళకు, ఇంకా ఇటువంటి వర్గ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నది తప్ప పేద ప్రజలయొక్క న్యాయమైన హక్కులను రక్షించడానికి

ఉపయోగం లేదు. ఈ పోలీసు డిపార్టుమెంటుయొక్క ఆలోచన వెనుకటి సామ్రాజ్యవాదులనాటి కాలంనుంచి ఒక మెషినరి ఆఫ్ అప్రెషన్‌గా సామాన్య ప్రజలపైన, తమ హక్కుల కొరకు మాట్లాడే ప్రజలపైన, తమయొక్క జీతాలు కొరకు మాట్లాడే ప్రజలపైన, తమయొక్క నిత్యావసరాలకు పోరాడే ప్రజలపైన వాళ్ళయొక్క న్యాయమైన ప్రజాస్వామ్య కోరికలను అణచివేయడానికి, వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న భూస్వాములయొక్క ప్రయోజనాలను కాపాడడానికి ఉపయోగపడుతున్నది. అటువంటి పద్ధతులలో కఠినమైనటువంటి చర్యలు జరిపి, గవర్నమెంటు ఆర్డర్లు తీసి మొత్తం డిపార్టుమెంటును ఓవర్‌హాల్ చేసి ఈ ప్రజాస్వామ్యంలో ప్రజలయొక్క ప్రయోజనాలు కాపాడడమే మనపద్ధతి అని చెప్పి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయదు. పోలీసు డిపార్టుమెంటు ఈ పద్ధతిలోకి దిగజారిపోతున్నది. మొత్తం రెవిన్యూ డిపార్టుమెంటు లాగే ఇతరడిపార్టుమెంట్సులోకూడా జరుగుతున్నటువంటి లంచగొండితనం గురించి నేను కొత్తగా చెప్పనక్కరలేదు. మంత్రులకు స్వయంగా తెలును. ఒకవేళ ఫైనాన్సు మినిష్టరుగారికి రాష్ట్రంలో, ప్రభుత్వ యంత్రాంగంలో లంచగొండి విధానం ఉన్నదని తెలియకపోతే వెంటనే రాజీనామా పెట్టడం మంచిది. దానిని తగ్గించేశక్తి ఈ ప్రభుత్వానికిలేదు. దానిని తొలగించడానికి ఏ పద్ధతులలో పూనుకోవాలో, పరిపాలనను ఏ పద్ధతులలో మనం తిరిగిచేయడానికి ఆలోచించాలో దానిపైన నిశ్చితంగా పూనుకొని చేసే మనస్సులేదు. ఆలోచనలేదు. ప్రయత్నం అసలులేదు. అందువల్ల లంచగొండితనం పట్టపగ్గాలు లేకుండా జరుగుతున్నది. లంచగొండితనం ముమ్మరంగా అన్ని రంగాలలోను ఉంది. సామాన్య గుమాస్తాలు 10, 50 రూపాయలు తీసుకొనే లంచాలు చెప్పనక్కరలేదు. కొన్ని వేల రూపాయలు, లక్షల రూపాయలు లంచాలు తీసుకొనే పెద్ద పెద్ద కార్యక్రమాలు నిగూఢంగా, చాలా జాగ్రత్తగా అనేకం జరుగుతున్నాయనే విషయం ప్రభుత్వానికి తెలుసా? ఈ సివిల్ సప్లయి శాఖ ద్వారా మన రాష్ట్రంనుంచి ఇతర రాష్ట్రాలకు బియ్యాన్ని ఎగుమతి చేస్తున్న సందర్భాలలో మన రాష్ట్రంలో ఉన్న రైసు మిల్లర్సు అంతా సంఘాలు పెట్టుకొని జాగ్రత్తగా, ఐక్యతగా పనిచేస్తూ ఎవరిని పట్టుకొని డబ్బు సంపాదించాలనే ప్రయత్నాలు సాఫీగా సాగిస్తున్నారు. ప్రభుత్వం వారు, ప్రభుత్వంయొక్క పెద్ద ఉద్యోగులు ఈ కార్యక్రమాలలో భాగస్వాములుగా ఉన్నారు. మొన్న ఓట్రగుంటలో రైల్వే వేగన్సులో పట్టుకోబడిన ధాన్యానికి సంబంధించిన గూడి పుతానాలో ప్రభుత్వానికి సంబంధం లేదంటారా? బస్తాకు 4, 5 రూపాయలు కాంగ్రెస్ ఫండుకు తీసుకొని వేలకొలది బస్తాలధాన్యం బ్లాక్‌మార్కెట్‌కు వదలివేసి లక్షలాది ప్రజల ప్రయోజనాలను కాలదన్నినటువంటివి కావంటారా? కొనుక్కోవడానికి డబ్బులేకుండా మాడుతున్న పేదప్రజల ప్రయోజనాలను మరచిపోయి స్వార్థపరులై, ధాన్యాన్ని బ్లాకుమార్కెట్‌కు వదలివేసి స్వార్థప్రయోజనాలకోసం. కాంగ్రెసు ఫండుకొరకు లక్షలకొలది డబ్బు వారి మంత్రి

రాబట్టినటువంటిది కాదంటారా? మీకు డబ్బు ఇచ్చినవాళ్లు సాక్ష్యము చెప్పడానికికూడ సిద్ధంగా ఉన్నారు. మరి ఇదిగో ఈ దుర్మార్గాలను చేసినామని మోసముచేసినామని ప్రజలముందు చెప్పుకొనే ధైర్యము ఈనాడు ఈ ప్రభుత్వానికి ఉన్నట్లయితే ఆచరణలో రుజువుచేయండి. ఈ సివిల్ సప్లయిస్ శాఖలో బ్లాక్‌మార్కెట్‌కి అవకాశంలేకుండా చేసి లక్షలాది ప్రజలకు చౌకధరలకు ధాన్యాన్ని అందించే ఏర్పాటు చేయండి. అది కొంత ఇబ్బంది కావచ్చును. మొత్తము ఆ యంత్రాంగములో లంచగొండితనం అనేది లేకుండా, దాన్ని మొత్తం ప్రజాసేవకు మరల్చడం అనేది చాలా కఠినమైన పని. కాని ప్రభుత్వము ధైర్యంతో సాహసించి ప్రజాక్షేమం కొరకు చేసేటటువంటి ప్రతి కార్యక్రమంలో కూడా ప్రతిపక్షాలు, అధికారపక్షాలు అనే తేడాలురావు. అందరము ప్రజాస్వామ్య వాదులమే గనుక ఇటువంటి కార్యక్రమాన్ని బలపరచు ప్రభుత్వం ప్రక్కన ప్రజలశ్రేయస్సు కొరకు నిలబడతామని చెప్తున్నప్పటికీ మీరు చేయడం లేదంటే, ఆ బ్లాక్‌మార్కెట్ వ్యాపారస్థులకు, వ్యతిరేకంగా, ఆ గుత్త పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా వారిపైన కఠినమైన చర్య తీసుకోడానికి మీరు ఆలోచించడంలేదు. మీకు ఇష్టంలేదన్నమాట. వాళ్లను ఎదిరించి, వాళ్ళడబ్బుకావని మేము బ్రతకలేమంటున్నారు. ప్రజలమీద, ప్రజాస్వామ్యంమీద ఆధారపడి, ప్రజలశ్రేయస్సుమీద ఆధారపడి. ధైర్యంగా చేసుకొనేటటువంటి శక్తి ఈ ప్రభుత్వానికిలేదు. అది రావడానికి అవకాశంలేదు. చూస్తున్నాము సమస్యలు ఏ విధంగా ఉన్నాయో భూస్వామ్య సమస్య. వ్యవసాయదారులకు కనీస ధరలు ఆహార ధాన్యాల వ్యాపారం జాతీయం చేయడం మొదలగు సమస్యలు ఉన్నాయి. ఇవేవీ పరిష్కరించలేక ఇవన్నీ తప్పించుకోడానికి ఈ మధ్య కొత్త వ్యాపారం ప్రారంభించారు. కాంగ్రెసుపార్టీవారు. ఏమిటి ఆ వ్యాపారం. సోషలిస్టు వ్యాపారము? నేను సోషలిస్టు సిద్ధాంతాన్ని వ్యతిరేకించేవాడినికాను. దేశంలో సోషలిజం కావాలని, ప్రజాస్వామ్యం కావాలని, అందరికి సమానావకాశాలు ఉండాలని తమ యావత్ జీవితాలను త్యాగము చేసిన వందల వేలాది యువకులకు జోహార్లు అర్పిస్తున్నారు. కాని దురదృష్టవశాత్తు, సోషలిజం పేరట, సమానావకాశాలు సిద్ధాంతంపేరట, లేక తెలంగాణా సమస్య పేరట, లక్షలాదిమంది యువకులను ప్రజలను ఉద్రేక పరచిన ఫలితంగా, వారు మోసపోయి ఆ రంగములోకి దూకి విఫలులయ్యారు, ఆహూతి అయ్యారు. అసలు తెలంగాణా సమస్య అంటె, దానికి వెనకనఉన్న సమస్య ప్రజలయొక్క ఆర్థిక సమస్య. దాని కొరకు ప్రజలు అనేకంగా బాధపడ్డారు. అనేక ఇబ్బందులు పడ్డారు. లక్షలాదిప్రజల హృదయాలలో మీరు రేకెత్తించిన ఆశలు నెరవేర్చగలిగినారా? ఈ విధంగా మీరు ప్రజలను మోసంచేశారు, ప్రజలు దీనిని క్షమించరు. ప్రజాస్వామ్య ఉద్యమం క్షమించదు. మీరు ఏనాటికైనా [illegible] తిరిగి ప్రజలకు అప్పచెప్పాకో వచ్చిన [illegible]. కాబట్టి ఈ సమస్యలన్ని ఈ [illegible] వ్యాపారం చేయడం

అనేది ఏ మాత్రం ప్రజాస్వామ్యం అనిపించుకోదు. ఆ విధంగా దీనిని పరిష్కారం చేయడం సాధ్యంకాదు. ఇదే సోషలిజం అని చెప్పేటట్లయితే, బజార్లో పోతున్నటువంటి సామాన్య మానవుడు కూడ ఈ నాడు సోషలిజంను ద్వేషించేటటువంటి పరిస్థితి వస్తుంది. ఈ నాయకులు చెప్పేదే సోషలిజం అయితే, వీరు నడిచేటటువంటిదే సోషలిజం అయితే, ఇది ఏ మాత్రంకూడా ప్రయోజనకారికాదు. ఇది మనలను ఉద్ధరించేదికాదు ఇది మాకు వద్దు అని మధ్యతరగతి ప్రజలు. సామాన్య ప్రజలు దీనిని తప్పక వ్యతిరేకిస్తారు. అంతేకాదు సోషలిస్టు సిద్ధాంతం పేరట, దీంట్లో పోటీపడి ఎంత తొందరగా ప్రైమినిస్టర్ ఇందిరా గాంధిగారి దృష్టిని ఆకర్షించుకొందామని ఆ విధంగా మా పదవులు, నాలుగు సంవత్సరాలు కట్టిపెట్టు కొందామనుకోవడంకంటె ఘోరమైంది మరొకటిలేదు. పవిత్రమైన సోషలిస్టు సిద్ధాంతాన్ని పవిత్రమైన ప్రజాస్వామ్యాన్ని, మీరు మీ పార్టీ ప్రాబల్యం కొరకు, ప్రచారం కొరకు, దీనిని ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారు. ఇది నిజంగా ప్రజలను మోసగించడంగాక మరేమి అవుతుంది. ఇది ఆత్మవంచన అనక తప్పదు. ముఖ్యంగా ఇప్పుడు మంత్రులుగా ఉన్న వారికి, మంత్రులు కాబోయే మిత్రులకు మళ్ళీ ఒకసారి హెచ్చరిక చేయవలసి యుంటుంది. ఇటువంటి విధానాన్ని తలపెట్టకండి. దీనివలన అనేక బాధలకు బాధ్యతలకు గురి అవుతారు. దానికి బదులు హానెస్టుగా, చాలా హంబుల్‌గా మేము ఈ పనులే చేయగలిగినాము, ఇంతకంటె ఎక్కువ చేయలేము అని ప్రజలకు చెప్పుకోడం తప్పేమి ఉన్నది. మీ కార్యక్రమాలకు, మీ ప్రచారాలను మీ సిద్ధాంతాలను, మీ ఆచరణలను రోజు రోజుకు పరీక్షించే టటువంటి ప్రజలు ఉన్నారని మరచిపోవద్దు. వాళ్ళు గుర్తిస్తారు. తప్పనిసరిగా వాళ్ళ సమస్యలను అడుగుతారు. సోషలిజం అని ఇంకా ఏదో చెప్పి. ప్రచారంచేసి, ఎన్నాళ్లో ప్రజలను మోసగించలేరు. ప్రజలు తెలుసుకొంటారు. ప్రజావాహినిముందు మీరు నిలువలేరు అని చెప్పుతున్నాను. తరువాత ఖాదీబోర్డు అనేటటువంటి సంస్థ ఒకటి ఉన్నది. అది మహాత్మగాంధి సిద్ధాంతమైన స్వదేశీ అనేదానికి నాందిగా అప్పుడు పెట్టబడింది. కాని ఈ నాడు దానిని కాంగ్రెస్ పార్టీనాయకులు, కాంగ్రెస్‌పార్టీ ఒకవిధమైన ప్రిన్సిపుల్ కోసం వారి స్వార్థంకొరకు దానిని ఒక ఆలయంగా చేశారు. ఖాదీబోర్డులో ఈ నాడు లక్షల రూపాయల విలువగల గుడ్డ అమ్ముడుపోకుండా నిల్వ నిలిచిపోయింది.

(Mr. Deputy Speaker in the Chair)

ఖాదీబోర్డు గుడ్డ లక్షలాది స్టాకు నిలవఉన్నదని అమ్మకాలు లేని పరిస్థితులలో ఉన్నామని దానికి 60% 70%. డిస్కౌంట్ యిచ్చి అమ్ముతున్నారు. ఈ డిస్కౌంటుతో జిల్లాలలోఉన్న ఖాదీసంస్థలు తక్కువధరకు కొన్నాయి. కృష్ణాజిల్లాలో ఖాదీ సంస్థలు ఆయిదారు లక్షల విలువగల ఖాదీబోర్డు గుడ్డ 60%, 70% డిస్కౌంటుకుకొని ఖాదీ

ధరకు మార్కెట్టులో అమ్ముకొని డబ్బుచేసుకొంటున్నారు. అంతేకాదు, విశాఖపట్టణం జిల్లాలో సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటుకు గుడ్డ అవసరం కాబట్టి ప్రభుత్వం డబ్బుతో, టెండర్లు పిలువకుండానే, కృష్ణాజిల్లా ఖాదీసంస్థనుంచి ఖాదీగుడ్డ మూడునాలుగు లక్షలది కొంటున్నారు; 100% ధరకు కొంటున్నారు. ఒక ప్రభుత్వ డిపార్టుమెంటుకు గుడ్డ కావలసివచ్చినప్పుడు ఖాదీబోర్డువారివద్దనే డైరెక్టుగా తీసుకొని చెల్లించరాదా? కాని అక్కడఉన్న ఖాదీనాయకులు, ఖాదీమంత్రులు, ఖాదీ అధికారులు, అనధికారులు, మధ్యదళారీలు గూరుపురాణీచేసి మధ్యనలాభాలు పంచుకొంటున్నారు. ఒక సంస్థ తక్కువ ధరకు కొన్న గుడ్డను ఇంకొక డిపార్టుమెంటువారు ప్రభుత్వ డబ్బుతో ఆ బట్టనే పూర్తి ధరకు కొని వ్యాపారంచేస్తున్నారు. అలా కాకుండా విశాఖపట్టణంలోని సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారు టెండర్సు కాల్ ఫార్ చేసి తక్కువ ధరకు వచ్చే గుడ్డకొని వ్యాపారం చేసుకోవచ్చుగదా? కాని మధ్యన లాభాలు సంపాదించుకోవాలని ఆ విధంగా చేస్తున్నారు. ఇంకా అనేక ఉదాహరణ లున్నవి. ప్రభుత్వం వెంటనే యీ రాష్ట్రసమస్యలు—స్థానిక సమస్యలను గురించి, భూసంస్కరణలగురించి, వ్యవసాయ కార్మికుల కనీసవేతనాల నిర్ణయం అమలు జరిపే విషయంగురించి, బంజరు భూముల పంపకం గురించి, అడవి భూములని-అక్కడ అడవులు లేవు-ప్రజలు దున్నుకొంటున్న వాటిని తీసుకొన్నవి తిరిగి ప్రజలకు యివ్వడంగురించి ఇటువంటి సమస్యలన్నింటి గురించి ప్రభుత్వం ఖచ్చితమైన యిదమిద్ధమైన, ప్రజలకు ప్రయోజనకరమైన విధానాలు తీసుకొనేంతవరకు వీరిసోషలిజం వాగ్దానాలు కుష్కప్రియాలుగా ఉంటాయి. కానికాంగ్రెసుపార్టీ గొప్ప మెజారిటీపెరుగుతోందనుకుంటున్నారు-అన్నిపదులు గుంగానదిలో చేరుతున్నవని, బ్రహ్మాండంగా పెరుగుతోందని,పొట్ట పెరిగిపోతోందని అనుకోవచ్చు. కాని యిది ప్రమాదానికి దారి తీస్తుంది. పొట్ట పెరిగి పెరిగి పగిలిపోతుంది. కాంగ్రెసుపార్టీలో ఇందిరమ్మగారు ఉన్నది గనుక, సోషలిస్టు విధానాలు వల్లించబడుతున్నవి గనుక కాంగ్రెసుపార్టిలో చేరి టిక్కెట్టు సంపాదించి అధికారంలోకి వద్దామని సంతోషపడుతున్నారు. అంతేగాని ప్రజల సమస్యలు పరిష్కరించుకొనుటకు పూనుకొందామనిలేదు. అటు కాకాని వెంకటరత్నంగారికి బ్రహ్మాండమైన కోపంవస్తోంది, నాకు తెలుసు. కమ్యూనిస్టు పార్టీ ఉపన్యాసాలంటే వారికి గిట్టవు.

శ్రీ కాకాని వెంకటరత్నం :—నాకు కోపంలేదు. గంటలకొలదీ చెబితే కంఠశోష తప్ప ఏమీలేదు.

శ్రీ పి.హెచ్. రాజేశ్వరరావు :—తెలుసు ఇలాంటి మంత్రులు, యిలాంటి సిద్ధాంతాలుగలిగి మా ఉపన్యాసాల్లో ఉపయోగం లేదని చెప్పే మంత్రులు ఉన్నారు కాబట్టే దేశానికి ఉపయోగం లేకుండా ఉన్నది; ప్రజాస్వామ్యం ముందుకుపోలేదు. ఈ సిద్ధాంతాలకు ముడిపెట్టుకొని వారు భూస్వాములకు బంట్లుగా తయారైనటువంటి

వారు ఎంతవరకు ప్రజాస్వామ్యంనుంచి తొలగరో అంతవరకు ప్రజాస్వామ్యంలేదు. ప్రజాస్వామ్యవాదులందరూ, అన్ని పక్షలవారు సమైక్యంగా ప్రజలతో నిలబడి కాంగ్రెసు నాయకత్వాన్ని, కాంగ్రెసు అధికారాన్ని తొలగించిన నాడే యీ దేశానికి మార్పు, మేలు, శ్రేయస్సు ఉంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ యమ్. వెంకటనారాయణ :—అధ్యక్షా, దాదాపు 9 కోట్ల రూపాయలకు అనుమతి కోరుతూ ప్రవేశ పెట్టిన బిల్లును బలపరుస్తూ కొన్ని ముఖ్యమయిన విషయాలు మనవిచేస్తాను. నా నియోజక వర్గానికి సంబంధించిన విషయాలున్నాయి— పబ్లిక్‌వర్క్సుకుగాని, పోలీసుశాఖకుగాని యిక్కడ కేటాయించిన మొత్తాలుచూస్తే చాలాతక్కువగా ఉన్నవి. చింతలపూడి తాలూకా అనావృష్టి ప్రాంతం, తమ్మిలేరు రిజర్వాయరు 4 కోట్ల ఎస్టిమేటు 125 లక్షలు ఖర్చుచేశారు. ఇంకా 2,75 లక్షలు ఖర్చుచేయాలి. డబ్బులేదని ఆ పని ఆపు చేయడం జరిగిందని అక్కడ ఇంజనీర్సు చెబుతున్నారు. ఈ తమ్మిలేరు ప్రాజెక్టు పశ్చిమగోదావరిజిల్లాలో చాలాముఖ్యమైన ప్రాజెక్టు, మిత్రా కమిటీవారుకూడా సిఫారసుచేశారు. దానికి వెంటనే సొమ్ము మంజూరుచేసి ఆ ప్రాజెక్టు పని సత్వరం పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను. పోయిన బడ్జెటు సమావేశంలో నేను పోలీసు క్వార్టర్సుగురించి చెప్పాను. 5 లక్షలు దాదాపు కేటాయించారని చెప్పారు, కాని అక్కడ పనులు ప్రారంభించలేదు. వెంటనే ఫండ్సు రిలీస్‌చేసి వాటి నిర్మాణం తీసుకోవాలని కోరుతున్నాను—ఇక్కడ తెలంగాణా ప్రాంతానికి రీజియనల్ కమిటి అని ఉన్నది. అక్కడ రాయలసీమ డెవలప్‌మెంట్ బోర్డు అని ఉన్నది. ఆంధ్రప్రాంతంలో మెట్టతాలూకాలకు వెనుకబడ్డ ప్రాంతాలకు కూడ ఒక డెవలప్‌మెంట్‌బోర్డు పెట్టాలని ప్రభుత్వం భావించింది గాని, యీ రోజు వరకు నిర్మాణంకాలేదు—అది కావాలని ప్రజలు తహ తహ లాడుతున్నారు. వెంటనే ప్రభుత్వం ఆ బోర్డును నిర్మాణం చేయాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ లెఫ్టుకెనాల్ పనికూడా సత్వరం జరిపించాలని కోరుతున్నాను. నిరుద్యోగసమస్య నివురుకప్పిన నిప్పులాఉంది. రోజు రోజుకూ తీవ్రతరం అవుతోంది. దీనిని సాల్వ్ చేయాలంటే పరిశ్రమలకు ఎక్కువ మొత్తం కేటాయించి యింకా కొత్తవి స్థాపించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు :—అధ్యక్షా, ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష రూల్ ఆఫ్ లా, అయితే యిప్పటికీ మన అసెంబ్లీకివచ్చి ప్రభుత్వం నిర్మాణం చేసేది ఎందుకు అంటే- గ్రూపిజమ్ పెట్టుకోవటంకోసం, దానిద్వారా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ చేయటం, దాని ద్వారా ఎలక్షన్స్ ఫండ్ వసూలు చేయటం—ఇందుకొరకే అడ్మినిస్ట్రేషన్ నడుస్తున్నాము. అందువల్ల అడ్మినిస్ట్రేషన్ నిర్వీర్యం అవుతున్నది. బంగారుగుడ్లు పెట్టే బాతునుకోసి తినే పరిస్థితిలో మన రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని గోతి:కట్టి [illegible]

అడ్మినిస్ట్రేషన్ నడిపే విషయంలో వీరికి అగ్రస్థానం వస్తుంది. ఈ పరిస్థితితో ప్రజాస్వామ్యం ఎడల ప్రజలందరికి నమ్మకం పోవటం జరుగుతున్నది. మైట్ ఈజ్ రైట్ అన్నట్లు—ఎవరైతే బాగా తంతాడో వాడే బ్రతుకుతున్నాడు. మిగిలినవారు బ్రతకలేరు.—అనే సిద్ధాంతానికి అంటిరావలసిన పరిస్థితి వస్తున్నది. ఆది మనం ఉస్మానియాయూనివర్శిటీలో, ఇతర విద్యా సంస్థలలో మనం చూస్తున్నాము. ఈ రోజు నక్సలైట్స్ అనే వారందరు కాంగ్రెస్‌లో చేరటం-చేరినతర్వాత విద్యార్థులుగా ఉన్నవారు అక్కడ అక్రమాలు దుర్మార్గాలు, దౌర్జన్యాలు జరపటం—అక్కడ కత్తులు కటారులు ఉన్నప్పటికీ—యీ ప్రజాస్వామ్యంలో యీ ప్రభుత్వం ఏమీ చేయలేని స్థితిలో ఉండటం జరుగుతున్నది. ప్రభుత్వం సెలక్షన్‌గ్రేడ్ పోస్టులు ఇచ్చినావ—అమలు జరపటంలేదు. అందరికి ఆదర్శప్రాయంగా ఉండవలసిన సెక్రటేరియట్, లెజిస్లేచర్, హైకోర్టు యీ సెలక్షన్‌గ్రేడ్ అమలు జరుపకుండా, కాగితాలు కదలకుండా ఉంటే మన ఫైనాన్స్ మినిస్టరీ ఏమి చేస్తున్నది? ఈ రోజు మామూలుగా ఏర్పడి నటువంటి దౌర్భాగ్యపు పరిస్థితి ఏమిటంటే—అక్కడకు వెళ్ళినప్పటికీ—కాగితముతో పాటు మనిషికూడ పోతే తప్ప కాగితం కదలదు. మంత్రులు తమ బుద్ధి అడ్మినిస్ట్రేషన్‌లో పెట్టి ఆలోచించేపరిస్థితి లేకుండా—వారు వారి వారి విషయాలు చూసుకొనే పరిస్థితులు ఉన్నవి. వారు ఇక్కడ అసెంబ్లీలో ఉన్నప్పటికీ—వారు వారి వారి పైరవీ పనులు చేసుకోవటం వారి గ్రూపులు పెంచుకోవటం జరుగుతున్నది. అందుచేతనే మంత్రులు ఇక్కడ ఆఫీసర్స్ ఇచ్చిన కాగితాలలో వ్రాసినవి—నిజా నిజాలుకూడ గుర్తించలేని పరిస్థితిలో ఉన్నారు. కుక్కచింపిన విస్తరివలె ఏర్పడిన యీ ప్రభుత్వం యంత్రాంగం. యీ బూజుపట్టిన యంత్రాంగం మార్చే పరిస్థితిలో ఉన్నామా అంటే లేము. సోషలిజమ్ అని ఒక మాట చెబుతున్నారు. గరీబ్ హటావో అంటున్నారు. మాటలలో తప్ప—ఏ పేదవానికి మీరు లాభం చేశారు? ఈ నాడు మొత్తం సమాజం లోని ప్రజలందరు నిర్వీర్యంగా, నిరాశతో ఉంటున్నారు. ఈ అప్రోప్రియేషన్ ఫండ్స్ అన్నీ ఎలక్షన్స్ ఫండ్స్‌కోసం తయారైన యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయటానికి యీ డబ్బు ఇస్తున్నాము. ఇది ఎలక్షన్లకోసం చేసేటటువంటి దుర్మార్గమైన చర్యలలో అగ్రస్థానం పొందకలిగినదని చెబుతూ — దీనినిగురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉన్నదని చెబుతూ విరమిస్తున్నాను.

శ్రీ కె. మునుస్వామి :—గత ఐదు సంవత్సరాలుగా మనం ఇక్కడ ఉండి. ప్రజలతరపున నిలబడి ప్రజలకు సౌకర్యాలు కలుగజేయాలనే దృక్పథంతో ఉన్నాము. ఇప్పుడు ప్రభుత్వం మారింది. ఇప్పుడు చాలా సమస్యలు తీరతాయని ప్రజలందరు ఆశించారు. అయితే మనం మొదట వచ్చినప్పుడు ఇక్కడ ఏమి మాట్లాడామో, ఇప్పుడు యీ చివరి సమయంలో కూడ అదే మాట్లాడవలసిన స్థితి వచ్చినందుకు [illegible] మనం [illegible] ప్రజలకు [illegible]తున్నాము. ఇప్పటికైనా యీ

సవీన మంత్రిమండలి ప్రభుత్వం ప్రజలకు అనుకూలమైన వాతావరణంలో నడుస్తారని ఆశిస్తున్నాను. ఈ అప్రోప్రియేషన్ బిల్లును నేను బలపరుస్తున్నాను. బోర్డర్ ఏరియాలలో ఎలక్ట్రిఫికేషన్ చాలా అవసరమని ప్రతి సంవత్సరం చెబుతున్నాము. అది గత మంత్రిమండలి ఒప్పుకొన్నది. ఈ ప్రభుత్వం వెంటనే దానికి ప్రత్యేకశ్రద్ధ వహించి బోర్డర్ ఏరియాస్‌లో ఎలక్ట్రిఫికేషన్ చేయాలని కోరుతున్నాను. ఈ నాడు ప్రజలముందు ఉన్న సమస్య ఆహారసమస్య. ప్రభుత్వం యీ సమస్యం తీర్చలేకపోవటం చాలా వింతగా ఉంది. మన రాష్ట్రంలో ఆహారం లేదని చెప్పటానికి వీలులేదు. ఒక ప్రక్క అగ్రికల్చర్ డెవలప్‌మెంట్ బ్రహ్మాండంగా చేశామని హైబ్రీడ్ పెట్టామని కెమికల్ మెన్యూర్స్ ఉపయోగించి— ఆ నాడు పండించినపంట కంటె రెట్టింపు, మూడింతలు పంటలు పండిస్తామని చెబుతున్నారు. మరొకప్రక్క ఆహారసమస్యను ఎదుర్కొంటున్నాము. అయితే దానికి లోపం సరఫరా విధానంలో ఉంది. . ఈ సరఫరా సరైన పంథాలో చేస్తే మనం సులభంగా ఒక రు. కు కిలో బియ్యం—మెరుగైన బియ్యం—సప్లయి చేయటానికి అవకాశం ఉంది. బోర్డర్ ఏరియాస్‌లో రోజుకు వందలాది లారీల బియ్యం ఎక్స్‌పోర్ట్ అవు అవుతున్నది. అందుకు అన్ని డిపార్టుమెంట్స్ సహకరిస్తున్నాయని చెప్పటానికి సాహసిస్తున్నాను. ఆ పట్టిన బియ్యాన్ని అక్కడఉన్న ఆఫీసర్స్‌కు అప్పగిస్తున్నారు. వారు గూడుపుఠాణిచేసి అపీల్ అనిచెప్పి మళ్ళీ ఆ బియ్యాన్ని తీసుకు వెళ్ళిపోతున్నారు. దానివల్ల ఏ మాత్రం కంట్రోలు లేకుండా పోతున్నది. కాబట్టి అక్కడ పట్టిన బియాన్ని వెంటనే అక్కడ ఉన్నటువంటి లో పెయిడ్ ఎంప్లాయీస్‌కు, చౌకదుకాణాలకు కంట్రోలు రేటుకు ఇచ్చినట్లయితే దొంగతనంగా యీ రవాణా చేసేవారు కొంత అలర్ట్‌గా ఉండటానికి అవకాశం ఉంటుంది. ఇక మనకు అపీల్ లేదని, దొరికిన బియ్యం అంతా అక్కడే పంచిపెడతారని, కాబట్టి ఇది చేయికూడదనే దృక్పథం వారికి వస్తుంది. రాయలసీమ ఏరియాలో సాగుకు లాయకైన ఫారెస్ట్‌లాండ్ కొన్ని వేల ఎకరాలు ఉన్నది. అది డిఫారెస్ట్‌చేసి లాండ్‌లెస్‌పూర్‌కు ఇవ్వమని మేము ఎన్నో సంవత్సరాలనుంచి చెబుతున్నా, ఆ విధంగా ఇచ్చిన దిక్కులేదు. ఇప్పటికైనా డిఫారెస్ట్‌చేసి ఆ భూమినంతా లాండ్‌లెస్ పూర్‌కు ఇవ్వాలని కోరుతున్నాను. ఇవాళ నిరుద్యోగ సమస్య ఉంది. బోర్డరు ఏరియా శ్రీహరికోట ప్రాంతంలో 25 వేలమంది ఉద్యోగాలు దొరుకుతాయని మొట్టమొదట భగవంతరావుగారి ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగించినప్పుడు చెప్పారు. అక్కడ 200 కోట్ల రు.లు ఖర్చుపెట్టి పెద్ద ఫ్యాక్టరీ పెడుతుంటే — మనకు కన్నుకుట్టిలే, కడుపు మండేలా — అక్కడ కేరళ మైసూరు నుంచి వచ్చి పనిచేస్తున్నారు. చివరకు ఆర్టిజాన్స్‌కూడ అక్కడనుంచి [illegible]స్తున్నారు. అక్కడ అప్లికేషన్ పెట్టినప్పుడు రెండు సంవత్సరాల అనుభవం కావాలి అని అంటున్నారు. ఆ రూలు రిలాక్స్ చేయాలి. 2 సం.ల అనుభవం మనకు వచ్చే [illegible]

లేదు. వారికి మేము మెమోరాండం ఇచ్చాము. వారు కూడా సహకరిస్తామన్నారు. దానికి సంబంధించిన ట్రేడ్స్‌ను ఇన్‌క్లూడ్‌చేస్తూ అక్కడ ఒక ఐ. టి. ఐ. ఓపెన్‌చేస్తే అక్కడ వారిని పెయిడ్ అప్రెంటీస్‌క్రింద తీసుకొని తీసుకొని పనిచేయిస్తే—ఎక్కువ మంది బెనిఫిట్ కావటానికి అవకాశం ఉంటుంది. స్కిల్డ్ వర్కర్స్ మన దగ్గరలేరు కాబట్టి—ఇంకొకచోటనుంచి తీసుకువస్తున్నామని అంటున్నారు. వారు రెండువిధాల బాగుపడుతున్నారు. అక్కడ ఉన్న స్కిల్డ్‌వర్కర్స్ ఇక్కడకు ట్రాన్స్‌ఫర్ కాబడు తున్నారు, అక్కడ ఏర్పడిన వేకెన్సీస్‌లో కొత్తవారిని రిక్రూట్ చేస్తున్నారు. అట్లా కాకుండా ఆ స్కిల్డ్‌వర్కర్స్‌ను కొంతమందిని కేటగి వైజ్ ఇక్కడకు డిప్యూట్‌చేసి- ఇక్కడ కొంతమందిని రిక్రూట్‌చేసి వారిచేత ట్రయినింగ్ ఇప్పించి—వీరు అర్హత పొందిన తర్వాత, వారిని తిరిగి పంపిస్తే మనకు ఉద్యోగాలు దొరికే అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కలుగజేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్ష మహాశయా, ఈ ఐదు సంవత్సరాలలో ఇది ఆఖరు సప్లిమెంటరీ బడ్జెట్, నా అనుభవం చెప్పాలంటే—యీ ఐదు సంవత్సరాలలో కన్నీరుకార్చటం జరిగింది. ప్రజలను యీ ప్రభుత్వం ఏడిపించింది, ప్రజలు కన్నీళ్లు కార్చటం జరిగింది. సామాన్య ప్రజలయొక్క బాగోగులు ఆలోచించటానికి పూర్తిగా యీ ప్రభుత్వం విఫలం అయినందుకు నా విచారాన్ని ప్రకటిస్తున్నాను. నేను నేను మొదట—యీ ప్రభుత్వాన్ని ప్రజలకు చౌకబియ్యం సరఫరా చేయమని కోరాను. ప్రభుత్వం ఉత్తరువులు చేస్తారుగాని అమలులేదు. బ్లాక్‌మార్కెటీర్స్ అంతస్థులు పైన అంతస్థులు కడుతున్నారు. మంత్రులు చాలా హోదాతో మెలగటం, కొత్త మంత్రులు తయారుకావటం, ధర్మం ప్రకటించటం జరుగుతున్నది. కాని సామాన్య పౌరునికి రెండు కిలోల బియ్యం దొరకటంలేదు. అటువంటి దౌర్భాగ్యపరిస్థితి యీ నాడు ఏర్పడింది, హృదయం ఉన్న ప్రతి వ్యక్తి ఇవాళ కన్నీళ్లు కారుస్తున్నారు. ప్రభుత్వం కళ్లు తెరచి—రేపు ప్రజలలోకి వెళ్ళినపుడు "మాది గొప్ప పార్టీ, మాకు వోట్లు కావాలి, మాకు ధనం కావాలి, మేమే అధికారానికి వారసులము" అని వచన పైన రాజులవలె ఆలోచించకుండా ప్రజల సమస్యలు పరిష్కరించటానికి యీ ప్రభుత్వం కృషిచేయాలని కోరుతున్నాను. నేను ఇక్కడ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలనుంచి వాదించినా, పోరాడినా, సర్వశక్తులు వినియోగించినా—విఫలం అయి నాను. ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించ లేకపోయింది. నా ప్రయత్నం వల్ల లాభం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది.

లేబర్ విషయం చెప్తాను, ఈ మంత్రులనూ అధికారులు, పెద్ద పెద్ద జమీందారులు, కార్మికులను పీడించి పిప్పి చేసి వారిపైన పెత్తనంచేసేవారే బలపరి

బాపు. సర్వారాయ టెక్స్టైయిల్స్ ఫాక్టరి అనేటటువంటిది కూర్రంగా, అక్రమంగా కష్టపడి జీవించేటటువంటి 46 మంది పొట్టకొట్టిన మీదట 5 సంవత్సరములు పోరాడి నిలబడి చేసినప్పటికి, అరిబిట్రేషణ్ వచ్చినప్పటికి ఆ అర్బిట్రేటర్ కూడ వీరిగుప్పిట్లో మనిషి అయిపోయారు. ఈ నాడు 46 మందిని తిండిలేకుండా మాడ్చేటటువంటి పరిస్థితి వచ్చినది. ఏదో 10 మందికి ఉద్యోగం వస్తే సరిపోదు. ఇక్కడ 25 మంది మంత్రులు ఈ నాడు కులాసాగా, విలాసంగా సరదాగా ఏలడం నేను చూస్తు న్నాను. వేరొక మూల షుమారు 40 మందిని తిండిలేకుండా మాడ్చేస్తున్నారు. ఈ వ్యత్యాసానికి కారకులు ఈ పాలకులేనని హెచ్చరిస్తున్నాను. ఇక మునిసిపల్ పరి పాలకులు, నాలుగుసంవత్సరాలబట్టి మునిసిపల్ పరిపాలనలో విపరీతమైన నేరాలు, ఆఖరకు మునిసిపల్ అధికారంలో ఉన్నటువంటివారు మినిట్స్ కూడ తారుమారుచేసి క్రొత్తగా వ్రాయడం, లంచాలు పుచ్చుకోవడం, ఆఖరకు పాలవాడి దగ్గర పాలబిందెకు పదేసి రూపాయలు పుచ్చుకోవడం. నెలకు మూడు వేల రూపాయలు పుచ్చుకోవడం అరికట్టమని నేను అడిగాను, అరికట్టమని చెప్పితే యిల్లుకట్టుకొని వాదించాను. దుర్మా ర్గంతో ఈ నాడు నిరంకుశంగా ఈ పాలకులు తమసి కాద న్నట్లు ఆ లంచగొండులను బలపరిచారు. ఇది నేను అనుభవించినటువంటిది. ఇకపోతే తమక్రింద పనిచేసే సిబ్బంది అన్నమో రామచంద్రా అని అలమటించే సిబ్బంది. నిత్యం సేవచేసేవారు— మంత్రులు రావచ్చు, పరిపాలను ఉండవచ్చు, అ సిబ్బందిని పోలీసులచేత దుమ్ములు విరగ గొట్టించి, వాళ్ళ పేటలపైబడి అరాగ గొట్టించి ఈ పద్ధతిలో వ్యవహరించినటు వంటి ఈ ప్రభుత్వంతెచ్చే ఆఖరు అంశం కూడా ఎట్లా బలపరచ మంటారు. కనుక వ్యతిరేకించదలచు కొన్నాను. చరిత్రలో పాలకులు ఉన్నారు. చరిత్రలో పాలకులు పతనం అయిపోయారు. ఈ పాలకులకు కూడ అదే గతి పట్టాలి అని నేను అంటున్నాను. ఉన్నది తక్కువ కాలం. ఈ తక్కువ కాలంలో ఓట్ల గురించి, గర్వించి. పదించి తమ యొక్క మనుష్యులు ప్రధానం. దేపుమంత్రులం అవుతామా, అధికారం ఉంటుదా అనే సమస్య కాకుండా గుణపాఠాన్ని నేర్చుకోమంటున్నాను. ప్రజలకు మనోవాక్కాయ కర్మలచేత వాగ్దానంచేసి ప్రజా స్వామికాన్ని గురించి యిక్కడ మనం కూర్చున్నాము. ప్రజల సొత్తుపైన ప్రీతి పైన కూడ ఏ విధంగా అనుభవిస్తున్నామో. ప్రజల సొత్తుపైన ప్రీతి పైన కూడ ఏ విధంగా అనుభవిస్తున్నామో అది మనస్సులో పెట్టుకొని ఈ నాడు శాసనసభకు బాధ్యత వహించవలసిన ఈ పాలకవర్గం ప్రజలకు మేలు చేయాలని హెచ్చరిస్తున్నాను. అది జరిగేంతవరకు నేను వ్యతిరేస్తూ ఉంటాను.

శ్రీ సి. హెచ్. వెంగయ్య :— అధ్యక్షా, రెండు ముఖ్యమైన విషయాలు బహుశః యిక్కడ శాసనసభలో సభ్యులందరికి యిష్టం లేకపోయినా, నా అభిప్రాయ

నేను మరొకసారి చెప్పివోవడం అనవసరమని భావిస్తున్నాను. మొట్టమొదటిది తెలంగాణ సమస్య. నేను మొదటినుంచి ప్రత్యేక తెలంగాణ యిచ్చి తీరవలసిందేనని వాదిస్తూ వచ్చాను. ఇప్పుడు క్రొత్త మంత్రివర్గం ఏర్పడింది. ఈ మంత్రివర్గం ఏర్పడ డానికి ముఖ్యకారణం రెండు కాకూడదు. ఒక్కటిగానే ఉండాలి అని భావసమైక్యత, రాష్ట్రం అంతా ఐకమత్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఏర్పరచబడినట్లు ప్రైమ్ మినిష్టర్‌గారినుంచి క్రిందవరకు చెప్తూ ఉన్నారు. కాని నాలో మాత్రం ఒక గట్టి అభిప్రాయం ఏర్పడింది. ఎన్ని మంత్రివర్గాలు ఏర్పడ్డప్పటికి కూడ చివరకు ప్రత్యేక రాష్ట్రం యిస్తేనే తప్ప నాలుగు కోట్లు అయిదుకోట్ల ఆంధ్రులకు న్యాయం జరగదు అనే అభిప్రాయం ఏర్పడ్డది. ఈనాడు జరిగిన మంత్రివర్గం ఏర్పాటులో కులాలవారీగా ప్రాంతాలవారీగా, ఎత్తులావు, తూకాలు వేసి ముగ్గురువారు ఆరుగురు మేము, జిల్లాల వారీగా మంత్రివర్గం ఏర్పడి వీరంతా ప్రత్యేక రాష్ట్రం రాకుండా కాపాడతారని అనేది నా మటుకు నేను నమ్మడం లేదు. తప్పనిసరిగా ప్రత్యేక రాష్ట్రం వచ్చి తీరుతుంది. ఆ ప్రత్యేకరాష్ట్రం యిస్తేనే తప్ప ఆంధ్ర ప్రాంతంవారికి తెలంగాణ ప్రాంతంవారికి న్యాయం జరగదు అనే అభిప్రాయం నాలో ఏర్పడింది. చెప్పుకొనేదానికి ఆంధ్ర శాసనసభ్యులకు సిగ్గు, మొగమాటమో అర్థం కావడం లేదు. ఇప్పుడు ఆంధ్ర ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలు చూస్తూ ఉంటే యింక జరగబోయేది ఏమి జరుగుతుందోనని యిప్పుడే భయం ఏర్పడింది. తెలంగాణాలో అంత ఉద్యమం ఎందుకు వచ్చినది అంటే కేవలం తెలంగాణా ఉద్యోగులవల్లనే వచ్చినది. అంతకు పదంతులు అసంతృప్తి ఆంధ్ర ప్రాంతంలో ఆంధ్ర ఉద్యోగులందరికి ఏర్పడిపోయింది. ఈ అసంతృప్తి అనేది యింతటితో పోయేదికాదు. పేపర్లపైన జి. ఓ. లు యిష్యూ చేసి, హైకోర్టు ఉత్తరువులు వస్తే తీరే అసంతృప్తి కాదు. ప్రతి డిపార్టుమెంట్‌లో అసంతృప్తి ఏర్పడిపోయింది. ఇది ఆంధ్రప్రాంత ప్రజలందరికి మనస్సులలో నాటుకొనిపోయింది. ప్రత్యేక రాష్ట్రం యిచ్చి తీరవలసిందే. ఇది ఎంత త్వరగా యిస్తే యిస్తే అంతమంచిదని అయిదేండ్ల టరమ్‌లో ఆఖరుసారి మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, క్రొత్తగా ఏర్పడిన మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ క్రొత్తమంత్రి వర్గం అయినా ఆ నాడు బ్రహ్మానందరెడ్డిగారు చేసిన పొరపాటు చేయకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ప్రత్యేక రాష్ట్రం యిస్తాము. రెండు రాష్ట్రాలుగా ఉంటాము అని నిర్ణయం తీసుకోవాలని నేను హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవ ముఖ్యమైన సమస్య, దీక్షిత్ గురించి కూడ చాలమంది ఉప్పుకోక పోవచ్చు. క్రొత్త జిల్లా ఏర్పడింది. ఒంగోలు జిల్లా మాకు అక్కరలేదని మూడు ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలందరిలో అభిప్రాయం ఏర్పడిపోయింది. పోయినసంవత్సరం క్రొత్తజిల్లగలేకు జిల్లా ఏర్పడి. అప్పుడే చెప్పాను వద్దు అని. మేము

మా జిల్లాలలోనే ఉంటామని చెపితే వినకుండా బ్రహ్మానందరెడ్డిగారు ఏమి అను కొన్నారో నాకు అర్థం కావడంలేదు. వారు ఎలక్షన్ టైమ్‌లో వాగ్దానం చేశారట, ఒంగోలు ప్రాంతంవారికి. మీరందరు కాంగ్రెస్ వాళ్లను గెలిపిస్తే మీకు క్రొత్త జిల్లా యిస్తామని. ఒంగోలు జిల్లాలో కాంగ్రెస్ అఖండవిజయంతో గెలిచిందని ప్రకాశం జిల్లా పేరు పెట్టి క్రొత్త జిల్లా యిచ్చినారు. కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాల నుంచి వచ్చిన శాసనసభ్యులలో అయితేనేమి, సమితి అధ్యక్షులలో అయితేనేమి అందరికి కూడ ఎవరి జిల్లాకు వారు పోతే మంచిదనే అభిప్రాయం గాఢంగా ఏర్పడి పోయింది. ఈ జిల్లాలో ఏమి జరిగిందని ఏమి జరిగిందని ఏర్పడింది? కనుక యింకా కొంతకాలం జరిగి యింకా కొన్ని లక్షలో కోట్లో ఖర్చుపెట్టేదానికంటె ముందే యిప్పుడే మేలుకొని చేసిన తప్పును సరిదిద్దుకోవడం గొప్పలక్షణం. కనుక మంత్రివర్గానికి విజ్ఞప్తిచేస్తున్నాను. మేము వెళ్ళిపోయేదానికి సిద్ధంగా ఉన్నాము కాబట్టి మీరు సరిదిద్దండి. ఏ జిల్లావారిని ఆ జిల్లాకు పంపించండి అని ముఖ్యమైన సూచన చేస్తున్నాను.

మూడవది, బ్రహ్మానందరెడ్డిగారు దిగిపోతూ ఈ నాలుగు సంవత్సరాల 10 నెలలలో సమితులలో టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ బి. డి. ఒ. లకు ఉండకూడదు. డి.ఇ.ఒ. లకు యివ్వమని శాసనసభలో ప్రతిపక్షం అయితేనేమి, అధికార పక్షం అయితే నేమి గోల చేస్తూ ఉంటే ఆలోచిస్తాము అని చెప్తతూ వచ్చారు. ఆఖరున వారు టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్ చేయవచ్చునని నిర్ణయం చేసిపోయారు. ఇది చాల ప్రమాదకరమైన పరిస్థితి. వారు యిన్నాళ్ళనుంచి చెప్తతున్న విషయాలు. సభ్యులందరు ఏకగ్రీవంగా అడుగుతున్న విషయాలు సరేనని తలకాయ ఊపుకుంటూ పోతూ పోతూ ఆయన ఈ నిర్ణయం చేయడం బాగా లేదు. దీనిని పునరాలోచించాలని, ఏ విధంగా అయితే ఉపాధ్యాయులు సుఖపడతారో అటువంటి నిర్ణయం చేయాలని. కేవలం రాజకీయ కారణాలతో కొంతమంది సమితి అధ్యక్షులను వారివైపు త్రిప్పుకోవాలని చేసిన నిర్ణ యంగా భావిస్తున్నాము. కాబట్టి దానిని సవరించాలని చెబుతూ ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు చెప్తతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— అధ్యక్షా, మాకు యిది లాస్ట్ సెషన్. నేను ఏ ఏరియానుంచి వచ్చానో అది హరిజన సీట్. చాల వెనకబడిన ఏరియా. అక్కడ లైట్స్ లేవు. బావులు లేవు చెరువులు లేదు. ప్రజలు బాధపడుతున్నారు డ్రాట్ వచ్చినది. డ్రాట్‌లో 5 లక్షలు శాంక్షన్ చేశారు, రోడ్లు పోశారు గాని అక్కడ ఉండే రైతులకుగాని కూలీలకు గాని పని లేకుండా అన్నమో రామచంద్రా అని ఉన్నారు. చెరువుల పని తీసుకోలేదు. వెల్స్ డిలింగ్ తీసుకోలేదు. స్కూల్ బిల్డింగ్స్ యింకేమీ తీసుకోలేదు. హరిజన వాడకు మొదలు ఎలక్ట్రిసిటీ యివ్వాలి అంటున్నారు అధికారులు ఫిఫ్ సింపతిగానే, మాటలలో ఉన్నది గాని చేయడంలో మాత్రం లేదని [illegible]

చెప్తున్నాను. మొన్న కూడా నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను. భువనగిరి తాలూకా హుసానాబాదు విలేజ్‌లో వారు యిప్పటికి తహసిల్ కడుతున్నారు. వారివద్ద రశీదులు వున్నాయి. కొంతమంది కాస్ట్ హిందూస్ — గొల్లవారు, బాక్‌వర్డ్ క్లాసెస్‌వారు— పటేల్ పట్వారీలు అన్యాయం జరిపిస్తున్నారు. అంతేగాక, ఆర్మూరు తాలూకా, తిమ్మాపూరులో పేదరైతులు— హరిజనులను— కొట్టి ఎన్నో అన్యాయాలు చేస్తున్నారు. వారు రేపో, ఎల్లుండో రిలీఫ్ యిస్తామని అంటున్నారు. ఈ అన్యాయాలగూర్చి అధ్యక్షా, మీకు బాగా తెలుసు.

అధ్యక్షా, ఈ 6-పాయింట్స్‌పై నేను చెప్పదలచుకున్నాను. మీకు బాగా తెలుసు- 1969 లో ఎంత ఘోరం యిక్కడ జరిగిందో మీకు తెలుసు. 350 మంది పిల్లలు వారి ప్రాణాలను యిచ్చారు. ఎందుకు యిచ్చారు ? వారికి అన్యాయం జరిగిందని, జాబ్స్‌లోగాని, స్కూల్సులోగాని, కాలేజెస్‌లోగాని. తమకు అన్యాయాలు జరుగుతున్నాయని వారు ప్రభుత్వంపై యాజిటేషన్ లేవదీస్తే— 'చీమలు పెట్టిన పుట్టలు పాముల కిరవైనయట్లు— యీ దొంగలు ప్రజాసమితి పేరుతో చూరి, రంగులు మార్చుకుని మంత్రిపదవులుకోసం— ఈ రెండున్నరనెలల మంత్రిపదవులకోసం 350 మంది ప్రాణాలు తీసుకున్నారు. వారికి యీ పదవులు కావాలంటే జూన్ సెకెండ్‌న రాత్రి ఇందిరాగాంధిగారు వచ్చినప్పుడు, ఆనాడు ఆమెను బ్రతిమాలుకుంటే ఆమె యిచ్చేదేమోగదా. లేక బ్రహ్మానందరెడ్డిగారి కాళ్లు పట్టుకుంటే యిచ్చేవారేమో, దీనికి 350 మంది పిల్లల ప్రాణాలు తీసుకున్నారు. ఆ ఇళ్ళలో యీనాడు దీపంపెట్టే దిక్కులేదు, మీకు ఎవరయినా సహాయం చేస్తున్నారా అని అడిగే దిక్కులేదు. వారు తమ బిడ్డలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఈ ద్రోహులు మంత్రులై యిక్కడ కూర్చున్నారు. అచ్యుతరెడ్డి- పెద్ద మనిషి- బుద్ధిలేకుండా, రెండున్నరనెలల మంత్రి పదవికి వచ్చాడు- వారందరినీ అధోగతి పాలుచేశారు. వారి గతిని గూర్చి పట్టించుకునే వారు లేరు, ఇలాగే తెలంగాణా వారికి డిపార్టుమెంట్సులో కూడా అనేక అన్యాయాలు హరాస్‌మెంట్ ఇరుగుతున్నవి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— మీరు దొంగలు, బుద్ధిలేనివారు ఆటువంటి మాటలు వాడకుండావుండడం మంచిది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—ఏ సెక్షన్, ఏ రూలు ప్రకారంగా మీరది చెబుతున్నారు ? వీరు దొంగలు, ఈ కాంగ్రెసు ప్రభుత్వమే యిటువంటిది. ఏ స్కీము తీసుకోవాలన్నా డబ్బు లేదంటారు. ఈ మినిస్టర్సుకు- వీరు ప్రజా సేవ చేయాలంటే కమిటీలమీద కమిటీలు వేసుకుంటారు, ఏమిటి చేస్తున్నారు. టూర్లు. వేలకు వేలు ఖర్చు. ఇదేనా వీరి నీతి ? కాంగ్రెసు పేరుతో దొంగసారాకొట్లు తెరుస్తున్నారు. ఇటువంటి పనులు అనేకం చేస్తున్నారు. ఇక్కడ కూర్చున్న మినిస్టర్సు ఏమిటి చేస్తు

న్నారు ? ఇదేవిధంగా ప్రతి డిపార్టుమెంటులోను తెలంగాణా వారిపై హరాస్‌మెంట్ జరుగుతున్నది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుతో జరుగుతున్నదానిని గురించి నేను చెప్పాను. ఇవాళ కాలెటన్‌షన్‌లో నేను చెప్పాను. వారిని చాలా హరాస్ చేస్తున్నారు. ఇలా జరుగకుండా చూడాలి. మేము అనేది ఒకటే- యీ ఆంధ్ర- తెలంగాణాలమధ్య ఏదయితే వచ్చిందో అది యింకాకుదరకుండావుంది. అది సెపరేట్ తెలంగాణా అయితేనే కుదురుతుంది. అంతవరకూ కుదరదని మాత్రం చెబుతున్నాను.

శ్రీ కె. ఈశ్వరరెడ్డి :—అధ్యక్షా, ఈ కాంగ్రెసు ప్రభుత్వం జపించేది సోషలిజం మంత్రం, ఆచరణలో మాత్రం పెట్టుబడిదారీ భూస్వామ్యదోపిడి పద్ధతి. ఈ పెట్టుబడిదారీ భూస్వామ్య దోపిడీని నిరాఘాటంగా సాగించుకొనడానికి, ప్రజలను చైతన్యవంతులు కాకుండా మోసపుచ్చడానికి సోషలిజం సోషలిజం అని అంటూవున్నారు. కొన్ని ఉదాహరణలు చెబుతాను. ఈ మధ్యంతర ఎన్నికల తరువాతనే మీరు అనుసరించిన పద్ధతి చూడండి. ఒక్కటయినా పెట్టుబడిదారుల మీదగాని, షావుకార్లమీద గాని పన్నులు వదేవిలేవు. అన్నీ వెతికి వెతికి సామాన్యప్రజలు వాడుకునే నిత్యావసర వస్తువులపైనే కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని పన్నులు విధిస్తున్నది. ఇప్పుడు బంగ్లాదేశ్ శరణార్థులపేర వేస్తున్నారు. బంగ్లాదేశ్ శరణార్థులకు మనం సహాయం చేసే విషయంతో నేను ఏకీభవిస్తాను; బంగ్లాదేశ్ ప్రజల పోరాటానికి కూడా మేము చేయూతనిస్తాము. ప్రభుత్వంతో సంపూర్ణంగా సహకరిస్తాము. కాని, ఆ సమస్య పేరుతో విధిస్తున్న పన్నులన్నీ కూడా సామాన్య ప్రజలపైనే వేస్తున్నారు. ఇవి పెట్టుబడిదార్లపైన, షావుకార్లపైన ఎందుకు వెయ్యకూడదు ? ఇన్‌కం టాక్సు, సూపర్‌టాక్సు, సేల్సుటాక్సు ఎగగొడుతున్నవారు వున్నారుకదా. పెద్ద పెద్ద లాండ్ లార్డ్స్, అబ్కారీ కాంట్రాక్టర్స్ లక్షలకు లక్షలు పన్ను ఎగవేస్తున్నారు గదా, అవి వసూలు చేసే బదులు సామాన్యప్రజలపై ఎందుకు పన్నులు వేస్తున్నారు ? ఇదేనా సోషలిజాన్ని నిర్మించడం ? ఇది పెట్టుబడిదారీ భూస్వామ్య దోపిడి విధానం కాదా అని అడుగుతున్నాను. మీరే ఆలోచించండి. ఇందిరాగాంధీగారు గెలిచిన వెంటనే — కొత్త కాంగ్రెసు గెలిచిన వెంటనే— 50 కోట్లరూపాయిలు జీవనోపాధి కల్పన స్కీము క్రింద యిచ్చింది, అది మెల్లిగా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చి, జిల్లా పరిషత్తులకు, సమితులకు వచ్చింది. ఆ డబ్బును ఏవిధంగా ఖర్చుపెడుతున్నారు ? ఆ రోడ్ వర్కు మొదలయినవి, ఆ పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులవారు తమ గ్రూపులవారికి, తమ సంబంధించిన కాంట్రాక్టర్సుకు యిచ్చుకున్నారు. ఇందులో 30, 36 కోట్లు ఏ నూరుమందో కాంట్రాక్టర్సే తింటున్నారు, కేవలం పదికోట్లు మాత్రం కోట్లాది కూలీలకు ముడుతుందన్నమాట, అంటే, కూలివానికి నాలుగణాలు వస్తే, కాంట్రాక్టర్సుకు, పరిషత్తులకు సమితులకు ముట్టేది కోట్లరూపాయిలు, కాబట్టి, ఆమె ప్రజల ధనాన్ని [illegible]

రూపంలో — కోట్లాది రూపాయిలు వసూలుచేసి, ఆ డబ్బును కాంట్రాక్టర్లుకు, సభ్యులకు యీ ప్రభువులకు యిస్తున్నారు. ఈ విధంగా రూరల్‌వర్క్సు ప్రోగ్రాం క్రింద రెండుకోట్ల రూపాయిలు, స్పెషల్ డెవలప్‌మెంట్ క్రింద నాలుగుకోట్ల రూపాయిలు, జీవనోపాధికల్పన క్రింద కొన్ని కోట్లరూపాయిలు, యీ విధంగా యీ కరువుపనుల క్రింద దాదాపు పదికోట్ల రూపాయిలకు పైగా యీ ప్రభువులకు ముడుతున్నది. ఈ పది కోట్ల రూపాయలతో ఒక ప్రాజెక్టు కడితే ఆ ప్రాంతానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది గదా. ఆ పని మాత్రం చేయడం లేదు. ఒక శ్రీశైలం ప్రాజెక్టో, పులిచింతల ప్రాజెక్టో, గాజులదిన్నె ప్రాజెక్టో యీ పదికోట్లు పెడితే అవి పూర్తి అయి, ప్రజలకు ఎంతో ఉపకారం జరిగేది. కాని, అదేమీలేకుండా తమ గ్రూపులవారిని తృప్తిపరచడానికి, తాము తినెయ్యడానికి, యీ కోట్లరూపాయిలను వినియోగించుతుంటున్నారు. రోడ్డు పనులు చేసినవి యీనాడు ఎట్లా వున్నాయి? వారు వేసిన మన్ను వర్షానికి కొట్టుకుపోయేట్లుగా వున్నది. ఈ విధంగా తమకు సంబంధించిన కాంట్రాక్టర్లకు యీ పనులు యిచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇదేనా సోషలిజం? రాయలసీమ డెవలప్‌మెంట్ అంటున్నారు. ఇదంతా శుష్కవాదన. ప్రజలను మోసం చేసే వాదన. ప్రత్తికొండ తాలూకాలో గాజులదిన్నె ప్రాజెక్టు వుంది. అక్కడ వారు చేస్తున్న పనిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతూవుంది. దిగువ గ్రామాల ప్రజలు ఎంతో భయపడుతున్నారు. వరదవస్తే యీ ప్రాజెక్టు కొట్టుకుపోయేటట్లు వున్నది. అక్కడ కాంట్రాక్టర్లు చేస్తున్న పని విబట్టి చూస్తే, అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయి చేస్తున్నారు. రేపో మాపో వచ్చే వర్షానికి కొట్టుకుపోయేట్లుగా వున్నది మీరు అక్కడ చేస్తున్న పని. ఇదీ మీరు సోషలిజం నిర్మాణానికి చేస్తున్న పద్ధతి. కనుక, యీ విధమైన పద్ధతులద్వారా సోషలిజాన్ని సాధిస్తామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అవుతుందని మనవిచేస్తున్నాను. ఈ విషయాలన్నీ దృష్టిలోకి తీసుకుని పరిశీలించాలని చెబుతున్నాను.

శ్రీ చావరి సత్యనారాయణ (పొన్నూరు) :— అధ్యక్షా, పేద ప్రజలను మధ్యంతర ఎన్నికలు అయిన తరువాత స్వర్గలోకానికి తీసుకుపోతామన్నారు. సంవత్సరం అయిపోయింది. పేద ప్రజలకు ఏమి చేశారు? ఒక [illegible] వలసినదిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఒకటి [illegible] [illegible]

గూర్చి ఖర్చుపెడితే కొంతమందికి కొన్నాళ్ళు ఆహారం లభించేది. ఈ సమస్య పరిష్కారం గురించిన ఆలోచన మాత్రం చాలా అసంతృప్తికరంగా వున్నదని మనవి చేస్తున్నాను. ఆహారసమస్యకూ, కరువులకూ కారణాలేమంటే కొన్ని ప్రాజెక్టులు కట్టకపోవడమే. 62 లో సత్యనారాయణరాజుగారు నాగావళి నదికి ప్రాజెక్టు కట్టడానికి పునాదిరాయి వేశారు. ఇప్పుడు 72 వస్తోంది. ఆ పునాదిరాయి సమాధిరాయిగానే వుంది. ప్రభుత్వం యొక్క ఏ ప్రణాళికలు చూచినా ఆ ప్రాజెక్టుమాటే కనిపించదు. జిల్లా పరిషత్తులు, సమితులు వున్నాయంటున్నారు. వీటిని గురించి యీవేళ ఒక ప్రశ్న వచ్చింది. టీచర్ల బదిలీల మీద వారి భత్యాలకోసం ఒక లక్షరూపాయలు ఖర్చు చేశారట. ఇటువంటి వేస్ట్ చేస్తున్నారు. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుపడాలంటే, ప్రజలను నిజంగా బాగుచేయదలచుకుంటే వెంటనే యీ జిల్లా పరిషత్తులనూ, సమితులనూ రద్దుచేయాలి. అప్పుడే ప్రభుత్వమిచ్చే డబ్బు ప్రజలకు అందుతుంది. ప్రజలకు మేలు చేయదలచుకుంటే వీటిని వెంటనే రద్దుచేయాలని మనవిచేస్తూ, యీ అవకాశమిచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వేమయ్య :—అధ్యక్షా, రాజ్యాంగంలో వ్రాసుకున్నాము, పత్రికలలోనూ, ప్లాటుఫారములమీదా చెబుతున్నాము—ఆర్థికసమానత్వమూ, సాంఘిక సమానత్వమూ తీసుకురావాలని. ఆ చెప్పేమాటలు మాటలుగానే వుంచిపోయాయి కానీ చేతలలోనికి రానందుకు విచారించవలసియున్నది. గాంధీగారు చెప్పారు కరాచీ కాంగ్రెసులో 1931 లో దున్నేవానికే భూమి రావాలని తీర్మానంలో వచ్చిన నినాదం మనకు స్వాతంత్ర్యం వచ్చి 24 సంవత్సరాలైనా కూడా చేతలలోనికి రాలేదు. సమగ్రమైన భూసంస్కరణలు రాలేదు. దున్నేవానికి భూమి లభించలేదు. తెచ్చిన చట్టాలు లోపభూయిష్టంగా వున్నందువల్ల పేదవారికి ఒక్క సెంటుభూమి కూడా దొరకలేదు. సమానత్వమంటే పెద్దపెద్ద ఉద్యోగస్థులకు జీతాలు తగ్గించి ప్యూన్లు మున్నగు చిన్న జీతగాళ్లకు పెంచాలి. కాంగ్రెసు అధికారంలోకి రాకపూర్వం 500 రూపాయలకుమించి జీతాలు తీసుకోకూడదని తీర్మానం చేశారు. ఇంతవరకూ దానిని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నం జరగలేదు. స్వరాజ్యం వచ్చిన తరువాత హోర్డింగు, బ్లాక్‌మార్కెటింగు, ప్రాఫిటీరింగు, కరప్షను బాగా పెరిగాయి. నా అనుభవంలోనే గత 30 సంవత్సరాలలోనూ గత రెండేళ్లలో పెరిగినంత కరప్షను యింకెప్పుడూ లేదు. ఇట్లా అంటే మంత్రిగారు ఒక ఇన్‌స్టెన్సు చెప్పమంటారు. నెల్లూరులో మేము పి. డబ్ల్యు. డి. విషయంలో రిటెన్‌గా మంత్రులకూ, కలెక్టరుకూ కూడా యిచ్చాము. ఎక్కారెడ్డి కూడా చేశారు. అక్కడివారిని మార్చమంటే మార్చారు, కానీ మళ్లా వారిని అక్కడే వేశారు. కరప్షను విషయంలో మేము కాగితాలమీద వ్రాసి యిస్తే ఎందుకు తగు చర్య తీసుకోరు. ఎలక్ట్రిసిటీ బోర్డు విషయం వున్నది. ఆటానమస్ బాడీ అంటారు. ఆ ఉద్యోగస్థులు అగ్రికల్చరిస్టులమీద చేసే అక్రమాలు, వారి కరప్షను గురించి చెప్పాము. [illegible]

గ్రామంలో రైతుల యిబ్బందుల గురించి చెప్పాము. కానీ ఏమీ చర్యలేదు. ఇంకా మనం ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య ఏమంటే ధాన్యం లేకపోవడం. ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లో బియ్యం దొరకక పస్తులు వుండడం జరుగుతుతోంది. బియ్యం వెంటనే రషప్ చేయాలి. రూపాయికి కిలో బియ్యం యిప్పిస్తామని అసెంబ్లీలో చేసిన వాగ్దానం నెరవేర్చడానికి ప్రయత్నం చేయాలి. వ్యవసాయ కార్మికులకూ, చిన్న ఉద్యోగస్తులకూ అన్నిచోట్ల కూడా చౌకడిపోలు పెట్టాలి. వాటిలో బియ్యం వుండేటట్లు చూడాలి. లా అండ్ ఆర్డర్ పొజిషను చాలా లోపభూయిష్టంగా వుంది. బార్బరస్ కంట్రీస్‌లో ఎప్పుడో కొన్నివేల సంవత్సరాలనాడు కూడా లేని పరిస్థితి యీనాడు మన రాష్ట్రంలో వున్నది. కొంతమందిని అరెస్టు చేశారు. మొన్న 29 తేదీన వారిని గురించి యిక్కడనే ఒక సమాధానం చెప్పారు. అరెస్టుచేసి సంవత్సరాలకొలదీ అట్లాగే పెట్టుతున్నారు. ఏ విచారణా లేకుండా రెండు సంవత్సరాలకు పైబడి జైలులో వున్న ట్రైబల్స్ పీపుల్స్ సంఖ్య 150. ఒక సంవత్సరం మించినవారు 222 మంది వున్నారు. జైలులో వారికిచ్చే ట్రీట్‌మెంటు సరిగా లేదు. నెల్లూరు జిల్లాలో చాలామందిని అరెస్టు చేశారు. వారిని మేజస్ట్రేటుముందు పెట్టాలి అంటే మేము ఎక్కడ అరెస్టుచేశాము అంటారు. మూడు నెలలనుంచి అరెస్టులోనే వుంచారు. వారి సంగతి తెలియదు. మేము కోర్టులో వేస్తే అప్పుడు అరెస్టు చేసినట్లుగా చెప్పారు. అరెస్టు అయినవారి సంగతి తెలియకుండా రహస్యంగా వుంచుతున్నారు. ఈ పరిస్థితి చాలా దుర్భరంగా వుంది. అరెస్టు చేస్తే వారిమీద నేరంమోపి, విచారణ జరిపించాలి. కానీ ఈ విధంగా అక్రమంగా జైల్సులో పెట్టడం, అరెస్టు చేసి అరెస్టు చేయలేదని చెప్పడం న్యాయం కాదు. వెంటనే దీనిని గురించి సరిచేయకపోతే పరిస్థితి చాలా దారుణంగా పరిణమిస్తుందని చెబుతున్నాను. అనార్గనైజ్‌గా సమాజంలో అట్టడుగున వున్నవారు వ్యవసాయ కార్మికులు. వ్యవసాయకార్మికులకు కనీసవేతనాల చట్టం చాలా సంవత్సరాలనుంచీ వున్నా దానిని యింప్లిమెంటు చేయడానికి మెషినరీలేదు. లక్షల ఎకరాలు గల భూస్వామి దగ్గర పనిచేసేవారికి చనిపోతే కాంపెన్సేషను పొందే హక్కులేదు. కాంపెన్సేషను యితర కార్మికులవలె వీరికి కూడా కలిగించాలి. పొలములో పాముకరచో, మరొక ప్రమాదానికి గురయ్యో, గాయం తగిలో చనిపోయిన వారికి కాంపెన్సేషను వచ్చే సదుపాయాన్ని వ్యవసాయ కార్మికులకు యివ్వకపోవడం దురదృష్టం. బంజరు భూములున్నాయి లక్షలకొలది ఎకరాల బంజరు భూములు పంచామంటాయి. కానీ చాలాచోట్ల ఆ బంజరు భూములు భూస్వాముల క్రిందనే వున్నాయని కూడా మొన్న లెక్కతో వచ్చింది. భూస్వాములను తొలగించి పేదవారికి యిచ్చే విధానం అవలంబించక భూస్వాములకు అనుకూలంగా ప్రభుత్వం నడుస్తోంది. భూస్వాముల చేతిలో భూములున్నాయి. పేదవారి చేతులలో పట్టా కాగితాలున్నాయి. కొన్నిచోట్ల

దీనిని పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదు. స్వరాజ్యం లభించిన తరువాత కూడా శాసనసభలో అటువైపునుంచీ ఇటువైపునుంచి కూడా ఎస్టేట్ ఎబాలిషను యాక్టు వుంటే అనేకచోట్ల కుద్రికలు. గర్వ కంద్రికలు. హామ్లెట్స్ విషయంలో రైతులకు 3(2)(d) ని సవరించి అందరికీ బెనిఫిట్ వచ్చేటట్లు చేయాలని చెబుతున్నాను. ప్రతి రెవిన్యూ మంత్రి వచ్చినప్పుడు కూడ సమగ్రమైన శాసనంచేసి వెంటనే రైతులకు రక్షణ యిస్తామని చెప్పడం మాత్రమే జరుగుతోంది. రైతులకు పొలాలున్నాయి. పన్ను కట్టుతుంటున్నారు. శ్రోత్రియందారులకూ, గవర్నమెంటుకు కూడా పన్ను కట్టుకుంటున్నారు. వెంటనే యీ 3 (2) (d) కి సరైన సవరణ తెచ్చి రైతులకు లభించేటట్లు చేయాలని కోరుతున్నాను. బంజరుభూముల పంపకం విషయంలో భూస్వాముల దగ్గరవున్న పొలాలు తీసి పేదలకు యివ్వాలి. నెల్లూరు తాలూకాలో పిడుగురాళ్లలో బంజరుభూములను పేదలకు పట్టాలకిచ్చారు. కానీ వారు దున్నడానికిపోతే భూస్వాములు ఆటకాయింపు చేస్తున్నారు. ప్రభుత్వ రక్షణ విధానం భూస్వాములకు అనుకూలంగానే వున్నది.

డ్రౌటు పరిస్థితి వున్నది. నా నియోజకవర్గం క్రానిక్‌గా డ్రౌటు కండిషన్సు వుండేటటువంటిది. దానిని గురించి మేము పదేపదే సూచనలు చేస్తున్నాము. డ్రౌటు కండిషన్సుతో కానాపూర్ కాలవ తీసుకుంటే అనేక గ్రామాలలోని వేలాది ప్రజలకు ఉపాధి కలిగించినవారమవుతాము. దానికి రేపే లక్షలైనా యివ్వవలసివుంటుంది. నెల్లూరుకు సోమశిల ప్రాజెక్టు వున్నది. అది సస్యశ్యామలంగా వున్నది అనుకోకూడదు. అక్కడ రాపూరు, వెంకటగిరి మున్నగు మెట్ట తాలూకాలున్నాయి. ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో వాదించి అయినా, సూళ్లూరుపేటవరకు అయినా ఈ సోమశిల ప్రాజెక్టు రావడానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తూ ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. భగవంతరావు :—అధ్యక్షా. పది మంది శాసన సభ్యులు ఈ బిల్లుపై మాట్లాడారు. మామూలుగా రాష్ట్రంలోని అనేక గవర్నమెంటు కార్యకలాపాల మీద వారి అభిప్రాయాలను ఇదివరకు వెలిబుచ్చినట్లుగానే క్రొత్తదనం లేకుండా పోకడలలోనే చెప్పుకుందుకు నేను ప్రత్యేకంగా వారిని అభినందించాలి. మూడు నాలుగు అంశాలపై కొంచెం మాటలు చెప్పి ముగిస్తాను. ప్రభుత్వం పైనుంచి ఆలోచించడం లేదు. క్రిందనుంచి ఆలోచిస్తున్నాము. పేద ప్రజానీకం పరిస్థితులు బాగుచేయడానికి ఏమి చేయాలి. అగ్రికల్చరల్ లేబరు, ఆర్టిసాన్స్, హరిజనులు, గిరిజనులు వీరి అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఎక్కువగా దృష్టి కేంద్రీకరించి వారి బాగోగులు [illegible] ప్రభుత్వం ఏమి చేయాలనేది పరిశీలిస్తున్నాము. దీనికి మేము కమిట్ అయ్యామని చెప్ప[illegible] దానికి ఒక నిదర్శనం చెబుతాను. ఈ మధ్య కేంద్ర ప్రభుత్వం నేషనల్ [illegible]

అగ్రికల్చరల్ లేబర్ స్కీము అని దేశం మొత్తం మీద బృహత్తరమైన కార్యక్రమం తీసుకుని అమలు చేయడానికి ప్రయత్నం చేస్తున్న సంగతి మనకు తెలుసు. ఇదే నిదర్శనంగా చూడాలి.

శ్రీ కె. గోవిందరావు :— మార్జినల్ ఫార్మర్సుకు బాంకులు ఎంతవరకు ఫైనాన్సు చేశాయో మాకు రిప్యూ ఇస్తే ఉపయోగంగా ఉంటుంది.

శ్రీ ఎ. భగవంతరావు :—టోటల్ క్రెడిట్ ప్రోగ్రాంలో ఈ స్కీం క్రింద కడపలో 481.87 లక్షలు, శ్రీకాకుళంలో 378.21 లక్షలు, నల్గొండలో 253.25 లక్షలు, విశాఖపట్నంలో 275.71 లక్షలు ఈ రకంగా ఉంది.

శ్రీ కె. గోవిందరావు :— ఈ ప్రోగ్రాం అమలైనదా ? ఎంతవరకు అమలైనది ?

శ్రీ ఎ. భగవంతరావు :—రిలీజ్ చేసిన ఫండ్స్—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఖర్చు పెట్టలేదు. స్కీము అది.

శ్రీ ఎ. భగవంతరావు :—1970–71 లో రిలీజైన ఫండ్స్—కడప 5 లక్షలు, శ్రీకాకుళం 5 లక్షలు. నల్గొండ 3 లక్షలు, విశాఖపట్నం 5 లక్షలు ఈ విధంగా ఉంది. 1971–72 లో తీసుకుంటే శ్రీకాకుళం 3 లక్షలు, నల్గొండ 3.70 లక్షలు, విశాఖపట్నం 3 లక్షలు ఈ విధంగా ఉంది.

Sri K. Govindarao :—It will be very useful to us to know as to what extent the people have got benefit out of this. They are not coming forward to give the loans as programmed in the scheme.

శ్రీ పి. సుబ్బయ్య :—అగ్రికల్చరల్ లేబర్‌కు ఇస్తున్నాం అంటున్నారు: వారికి ఏ బాంకు ఇవ్వడంలేదు. వారు పొరపాటు పడుతున్నట్లు ఉంది.

శ్రీ ఎ. భగవంతరావు :—స్కీము ఉద్దేశం, అగ్రికల్చరల్ లేబరర్సుకు ఆర్టిసాన్సుకు మార్జినల్ ఫార్మర్సుకు ఇవ్వాలనే.

శ్రీ పి. సన్యాసిరావు :—ఆస్తి ఉండకపోతే ఏ బాంకు కూడా అప్పు ఇవ్వడం లేదు. ప్రభుత్వం మధ్య ఉండడానికి సిద్ధంగా లేదు. లోన్సు కాగితాల మీదనే ఉన్నాయి.

శ్రీ ఎ. భగవంతరావు:—ఈ పరిస్థితిని బాగుచేయడానికి ఉద్దేశించిన స్కీము ఒకటి ఉంది. స్కీము మొత్తం అమలు చేయాలంటే కొన్ని హర్డల్స్, ఇంపెడిమెంట్స్ ఉన్నాయి. అనుభవంలో వస్తున్నాయి. దీనికి క్రెడిట్ గారంటీ స్కీము అతిశీఘ్రంగా చేపడుతున్నాము. క్రెడిట్ గారంటీ స్కీము ద్వారా క్రెడిట్

ఇప్పించవలసిన పరిస్థితి అందరికీ తెలుసును. మొదటిసారిగా ఇంప్లిమెంట్ చేసే టప్పుడు కొన్ని ఇబ్బందులను తీర్చుకోవలసి ఉంటుంది. తరువాత ఈ స్కీము ఉప యోగపడుతుందని ఆశిస్తున్నాము. రాజేశ్వరరావుగారు ఇతర మిత్రులు భూసంస్క రణలు గురించి చెప్పారు. భూసంస్కరణలంటే ఏమిటని నేను అడుగదలచుకో లేదు. భూసంస్కరణలు కావాలనే మేము కూడా కమిట్ ఐనాము. వాటిని అమలు విష యంలో మాకు ఏమీ సంకోచంలేదు. ఇందులో ప్రజలను మధ్యపెట్టవలసిన అవసరంలేదు.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :—కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రుల సబ్ కమిటీతో నిర్ణయించిన దానిని మీరు అంగీకరిస్తున్నారా? ఆ ప్రకారం భూసంస్క రణలచట్టం ఎప్పుడు ప్రవేశపెడతారు?

శ్రీ ఎ. భగవంతరావు :—ఆ విషయమైనా వారు ఒప్పుకున్నందుకు ధన్య వాదాలు కేంద్రప్రభుత్వం ఏ మేరకు చేయాలి అనుకుంటే ఆ మేరకు రాష్ట్రప్రభు త్వాలు చేయకుండా ఉండలేవు.

Sri Ch. Rajeswerarao:—Again, he is generalising.

I want a specific nnswer. కేంద్ర ప్రభుత్వం 10-18 ఎకరాల మాగాణి, 30-40 ఎకరాల మెట్ట ఇంతకంటె మించకుండా అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దానినే పునశ్చరణ చేసారు. ఇప్పుడు భగవంతరావుగారు ఏమంటారు?

శ్రీ ఎ. భగవంతరావు :—కేంద్ర ప్రభుత్వ సిద్ధాంతాలు రాష్ట్ర ప్రభుత్వంలో అనుసరించకుండా ఉంటుంది అనుకోడం పొరపాటు.

శ్రీ సి. వి. కె. రావు :—మరిచిపోవద్దని చెబుతున్నారు. జ్ఞాపకం చేస్తు న్నారు.

శ్రీ ఎ. భగవంతరావు :—మేము మరచిపోలేము. అందులో అనుమానం లేదు. ఎప్పుడు చేస్తామంటే ఇటీజ్ ఎ క్వశ్చన్ ఆఫ్ టైం.

Sri Vavilala Gopalakrishnayyo :—Have they dedicated to land reforms or just committed themselves?

Mr. Deputy Speaker :—After dedication, commitment comes.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కమిట్ కావచ్చును. హృదయంతో ఉండకపోవచ్చును.

శ్రీ ఎ. భగవంతరావు :—మేము డెడికేట్ ఐన ప్రజా సేవకులము. మేము ఆ పాలసీకి కమిటైనాము. ప్రభుత్వ ఉద్యోగుల గురించి చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు మేము అనుకున్న ప్రోగ్రాంను ఇంప్లిమెంట్ చేస్తారని [illegible]

ఉద్దేశం. అందుకే మేము ప్రయత్నం చేస్తున్నాము. పోలీసు డిపార్టుమెంటు కూడా ప్రజల వెల్ఫేర్ డిపార్టుమెంటుగా ఉండాలని అనుకుంటున్నాము. ఐతే లా అండ్ ఆర్డర్ స్ట్రిక్టుగా ఎన్‌ఫోర్స్ చేయాలి. అది అప్రెషన్ అనుకునే ధోరణిలో ప్రభుత్వం లేదు. బ్రాడ్‌గా ప్రజలసౌకర్యాలు మనస్సులో పెట్టుకుని ప్రయత్నం చేస్తున్నాం. మాధవరావుగారు రూల్ ఆఫ్ లా గురించి చెప్పారు. దానిని ఇంతవరకు మెయింటైన్ చేసుకుంటూనే వచ్చాం. దానితోపాటు రూల్ ఆఫ్ సోషల్ జస్టిస్ కూడా అవసరం. ఇంటెలిజెంట్ థింకింగ్ రూల్ ఆఫ్ సోషల్ జస్టిస్ వైపు మొగ్గుతోంది. కాబట్టి ఏ రకంగా చేయడానికి వీలుంటుందో ఆలోచించి ప్రభుత్వాన్ని ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రభుత్వ విధానాలకు, కార్యక్రమాలను ఆ విధంగా మళ్ళించి ముందుకు పోవడానికి ఆలోచిస్తామని మనవిచేస్తూ ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The question is.

"That the Andhra Pradesh Appropriation(No. 4.)Bill; 1971. be taken in to consideration."

The motion was adopted. (Pause)

Mr. Deputy Speaker :—The question is :

"Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Sri A. Bhagwantha Rao :—Sir, I beg to move :

"That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1971. be passed."

Mr. Deputy Speaker :—Motion moved (Pause)

Mr. Deputy Speaker :—The quetion is :

"That the Andhra Pradesh Appropriation (No. 4) Bill, 1971, be passed."

The motion was adopted.

Mr. Deputy Speaken—The House is now adjourned till 8.30 a. m. tomorrow.

The Hose then adjourned till Half past Eight of the Clock on Thursday, the 2nd Decembert 1971.